రైతులకు సాగునీరు అందేలా చూడాలి

నీటి లభ్యత, సాగునీటి వ్యవస్థపై కలెక్టర్ సమీక్ష

విశాలాంధ్ర–కడప కలెక్టరేట్ : రైతులకు సాగునీరు అందించి పంటలు నష్టపోకుండా అన్ని చర్యలు తీసు కోవాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని బోర్డ్ రూమ్ హాలులో జిల్లాలో నీటి లభ్యత, సాగునీటి పంపిణీ, తాగునీటి సరఫరాపై నీటి పారుదలశాఖ, వ్యవసాయ శాఖ, ఆర్డబ్ల్యూఎస్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి, నీటిపారు దల ప్రాజెక్టులకు సంబంధించిన మ్యాప్ లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... రైతులకు అందించే సాగునీటి నిర్వహణ వ్యవస్థను పటిష్టంగా అమలు చేసి రైతులకు మేలు జరిగేలా అన్ని పంటలకు నీరు అందేలా చూడాలన్నారు.జిల్లాలోని భారీ,మధ్య, చిన్న తరహా నీటిపారుదల ప్రాజెక్టులలో ఎన్ని టీఎంసీల మేరకు నీటి నిలువ ఉన్నాయని వాటి కింద ఎంత ఆయకట్టు ఉందని సంబంధిత ఇంజనీర్లను -4లో

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శనివారం 9, నవంబరు 2024 | 8 పేజీలు

పేదలకు ఇళ్ల స్థలాలివ్వాలి

ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు మంజూరు చేయాలి

18న జరిగే అర్జీల సమర్పణ, ఆందోళనను జయప్రదం చేయండి

కరపత్రాల విడుదలలో వైఎస్ఆర్ జిల్లా సీపీఐ కార్యదర్శి గాలిచంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్ : పేదలకు గ్రామాలలో 3 సెంట్లు, పట్టణాలలో 2 సెంట్లు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల చొప్పున మంజూరు చేయాలని కోరుతూ నవంబర్ 18న గ్రామ సచివాలయాల వద్ద జరుగు జయప్రదం చేయాలని శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన కరపత్రాల విడుదలలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పిలుపునిచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం హయాంలో పేదలకు గ్రామాల్లో ఒకటిన్నర సెంట్లు, పట్టణాల్లో 1 సెంటు చొప్పున ఇళ్లస్థలాల పట్టాలు ఇవ్వడం జరిగింది. ఆయా ఇళ్లస్థలాలు పట్టణాలకు సుదూరంగా నివాసయోగ్యంకాని ప్రాంతాలలో కేటాయించడం జరిగింది. అందులో -2లో

దళితుల భూములు బొక్కేశారు

చనిపోయిన వారి ఆధార్ కార్డు ట్యాంపరింగ్ చేసి సెల్ డీడ్ చేసిన వైసీపీ నేత

సహకరించిన రెవెన్యూ రిజిస్ట్రేషన్ అధికారులు

విశాలాంధ్ర -బద్వేలు : రాష్ట్రవ్యాప్తంగా భూదందాను నేరంగా కాకుండా వృత్తిగా మార్చిన ఘనత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి నేతకు దక్కుతుంది రాష్ట్రం నలువైపులా ఎక్కడ జాగా కనిపిస్తే అక్కడ పాగా వేసి నయానో భయానో సదరు భూములు సొంతం చేసుకొని రెవెన్యూ పోలీస్ శాఖల ఉనికికి వైసీపీ నేతలు సవాలు విసిరారు అన్నది జగమెరిగిన సత్యం. ఈ కోవాలో బద్వేల్ వైసీపీ నేత తమ వంతు పాత్రను శక్తివంచన లేకుండా పోషించాడు అందిన కాడికి సాగిన భూ దందా వేటలో దళితులను సైతం వదిలిపెట్టలేదు. వివరాల్లోకి వెళితే బద్వేల్ మండలం చెన్నంపల్లి గ్రామ రెవెన్యూ లోగల 1754-2 సర్వే నెంబర్లో నిరుపేద దళితుడైన మేడిమాల వెంకటయ్య కి 1963 సంవత్సరంలో 5 ఎకరాల 9 సెంట్లు డీకేటి పట్టా మంజూరు చేసినారు. ఆ భూమిపై కన్నువేసిన ప్రస్తుత మున్సిపాలిటీ వైస్ చైర్మన్ యర్రగొల్ల గోపాల్ స్వామి తన పలుకుబడి ఉపయోగించి సదరు భూములకు యజమానులుగా ఉన్న కొంతమంది దగ్గర అగ్రిమెంట్ చేయించుకొని దానిని తన రాజకీయ పలుకుబడితో ఫ్రీ హోల్డ్ లోపెట్టించి 2018 లో చనిపోయిన మేడిమాల వెంకటయ్య కుమారుడైన రత్నం స్థానంలో ఆధార్ కార్డు ట్యాంపరింగ్ చేయించి తన డ్రైవరైన బత్తల లక్ష్మీనారాయణ పేరుమీద 94 57/2024 నా నెంబర్ డాక్యుమెంట్ తో సేల్ డీడ్ చేయించాడు. అనంతరం తన సొంతవారి పేరునా యర్రగొల్ల లక్ష్మీదేవి 96 82/2024 డాక్యుమెంట్తో రిజిస్ట్రేషన్ చేయించి అక్రమ దందాకు అధికార ముద్ర వేసుకున్నాడు. ప్రభుత్వం ఎలక్షన్ హడావుడిలో ఉండగా 2018 సంవత్సరం లోచనిపోయిన మెడ మాల రత్నం 2024వ సంవత్సరంలో ఎలా డిడ్ చేశాడు అనేది అధికారులకే తెలియాలి. బాధితులు సమస్య కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్లడంతో కలెక్టర్ వారిని పిలిచి మందలించగా 29-6-2024 తేదీన యర్రగొల్ల లక్ష్మీదేవి పేరు మీద ఉన్న 96 82/2024 డాక్యుమెంట్ను క్యాన్సిల్ చేయించాడు సదరుభూమి నివాస స్థలాలకు అనుకూలంగా ఉండి కోట్లాది రూపాయల విలువ చేయడంతో తన ఆధీనంలో -2లో

సీనియర్ కమ్యూనిస్టు నాయకులు కె. లింగమూర్తి మృతికి సీపీఐ సంతాపం

-8లో

ఎర్రచందనం స్మగ్లర్ అరెస్ట్

12 ఎర్రచందనం, దుంగలు,కారు స్వాధీనం

- 8 మంది కూలీలు పరార్

-3లో

ద్విచక్ర వాహనాల చోరులు అరెస్టు

25 వాహనాలు స్వాధీనం

యర్రగుంట్ల పోలీసులకు ఎస్పీ అభినందనలు

-4లో

దోమలు బాబోయ్... దోమలు

వ్యాధులతో అల్లాడుతున్న ప్రజలు

జమ్మలమడుగులో అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ

పట్టించుకోని అధికార యంత్రాంగం

విశాలాంధ్ర - జమ్మలమడుగు : జమ్మలమడుగు పట్టణంలో ఎక్కడ చూసినా మురుగు కాలువలు వ్యర్థాలతో నుండి దర్శనమిస్తున్నాయి. డ్రైనేజీలలో మురుగు నీరు ప్రవహించక దోమలు విపరీతంగా పెరుగుతున్నాయి. ఫలితంగా పట్టణంలో ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారు. దోమల నివారణకు అధికారులు తూతూ మంత్రంగా ఫాగింగ్ చేయిస్తున్నారు. జిల్లా ఉన్నదా అధికారులైన స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

లార్వా దశలోనే చర్యలు చేపట్టాలి: దోమలను లార్వా దశలోనే అరికట్టాలి. దోమల మందు పిచికారి చేయడం, ఆయిల్ బాల్స్ వేయడం, గంబుసియా చేపలను మురుగు కాలువల్లో వదలడం, అభేట్ పిచికారి చేయడం తదితర చర్యలు వల్ల కొంతమేర ఉపయోగం ఉంటుంది. అలా కాకుండా అప్పుడప్పుడు వీధుల్లో పొగ పెడితే దోమలు -3లో

విద్యుత్ బిల్లును ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి

ఏపీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ. రామానాయుడు

విశాలాంధ్ర-రాయచోటి: రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ బిల్లును ఉపసంహరించు కోవాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామానాయుడు, ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగసుబ్బారెడ్డి కోరారు. రాయచోటి పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాగసుబ్బారెడ్డి మాట్లాడుతూ గృహ వినియోగదారులకు చిన్న వ్యాపారులకు -4లో

భూఆక్రమణలపై చర్యలు తప్పవు: తహశీల్దార్

విశాలాంధ్ర- గాలివీడు: మండలంలో ప్రభుత్వ భూ ఆక్రమణలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా చర్యలు తప్పవని తహసీల్దార్ భాగ్య లత హెచ్చరించారు.శుక్రవారం ఆమె స్థానిక రెవెన్యూ కార్యాలయంలో మాట్లాడుతూ మండల కేంద్రం పరిధిలోని ప్రభుత్వ భూ ఆక్రమణల ఫిర్యాదులపై పరిశీలించి, విచారించి ప్రత్యేక చర్యలు చేపడుతామన్నారు.ప్రభుత్వ భూముల్లో ఇప్పటికే హెచ్చరిక సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం జరిగిందనీ వి ఆర్ ఓ లు పర్యవేక్షణలో ప్రభుత్వ భూముల సంరక్షణకు చర్యలు తీసుకుంటున్నా మన్నారు. కుశావతి నది సమీపంలోని సర్వే నెంబర్.496 రెవెన్యూ రికార్డుల ప్రకారం వాగు పోరంబోకుగా వున్నదని ఆ స్థలాన్ని ఆక్రమించిన వారికి తొందర్లోనే నోటీసులు అందజేస్తామన్నారు.సర్వే నెంబర్ 1055 లో రాయచోటి - కదిరి ప్రధాన రహదారి పాత రోడ్డు స్థలం అన్నారు.ప్రభుత్వ వాగు పోరంబోకు భూ ఆక్రమణ దారులకు రెవెన్యూ శాఖ తరపున ఎలాంటి ఎండార్స్మెంట్ లు ఇవ్వలేదన్నారు. పట్టా భూముల సమస్యలను కూడా మా పరిధిలో పరిశీలించి విచారించి రైతుల సమస్యలు పరిష్కరిస్తామన్నారు.మా పరిధి దాటితే ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో డిటీ శ్రీధర్ రెడ్డి,ఆర్.ఐ బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

హిటాచితో ఇసుక తవ్వకం- అడ్డుకున్న గ్రామస్తులు

విశాలాంధ్ర - ఒంటిమిట్ట : ఒంటిమిట్ట మండలం గొల్లపల్లి వద్ద ఇసుక రిచ్ లో శుక్రవారం హిటాచితో ఇసుక తవ్వకాన్ని గ్రామస్తులు అడ్డుకున్నారు ఉచిత ఇసుకల భాగంగా ఒంటిమిట్ట మండలం గొల్లపల్లి వద్ద ప్రభుత్వం ఇసుకరించిని ఏర్పాటు చేసింది. అయితే కాంట్రాక్టర్లు హిటాచితో డాక్టర్లకు ఇసుక నింపుకొని వెళున్నారు కూలీలకు పని లేకుండా హిటాచి తో తీసుకుని నింపుకోవడంపై దాడి పల్లె గొల్లపల్లి గ్రామ ప్రజలు ఉపాధి లేకుండా పోతారని ప్రజలు వాపోయారు ఇసుక రీచ్ లోకి రోడ్డు వేసుకొని మరీ హిటాచితో ఇసుక నింపుకోవడంపై గ్రామస్తులు మండిపడ్డారు కలెక్టర్ చొరవ తీసుకొని హిటాచి తో ఇసుకతో ఆపాలని ప్రజల విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రఘురామిరెడ్డి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నల్లధనం స్వాధీనం చేసుకుంటే నిధుల కొరత ఉండదు

విశాలాంధ్ర-పులివెందుల: నల్లధనాన్ని స్వాధీనం చేసుకుంటే ప్రభుత్వాలకు నిధుల కొరత అంటూ ఉండదని జనవిజ్ఞాన వేదిక జాతీయ సమాచార కార్యదర్శి సనావుల్లా పేర్కొన్నారు. నల్లధనం వ్యతిరేక దినం పురస్కరించుకుని ఆయన మాట్లాడుతూ డబ్బుకు నలుపు తెలుపు అంటూ ఏదీ ఉండదన్నారు.సంపాదించుకున్న ఆదాయంపై చట్టప్రకారం పన్ను చెల్లిస్తే అది తెల్లడబ్బు అని, అదే పన్నులు చెల్లించకుండాఅక్రమంగా దాచుకుంటే అది నల్లడబ్బుగా మారుతుందన్నారు. దేశంలోని వ్యాపారా వేత్తలు, పెట్టుబడిదారులు వారి వాస్తవ ఆదాయాలను కపిపెట్టి పనుల నుండి తప్పించుకోవడానికి చేసే ప్రయత్నాలు నల్లధనం పోగయ్యేం దుకు కారణమవుతుందన్నారు. విద్యవైద్య రంగాల నాణ్యతను పెంచి విస్తరించి ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకురా వచ్చున్నారు. ఆ దిశగా ప్రభుత్వాలు చొరవ చూపాలని కోరారు.

ఘనంగా కలర్స్ డే

విశాలాంధ్ర- వేంపల్లి: వేంపల్లి శ్రీ చైతన్య హైస్కూల్ నందు ప్రైమరీ విద్యార్థులతో కలర్స్ డే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహిం చారు. విద్యార్థులు వివిధ రంగుల వేషధారణలో రాగ, వేడుకలలో ముఖ్యంగా పిల్లల ప్రసంగాలు, నృత్యాలతో ఈ కార్యక్రమం కళకళలాడిందిఎంతో రంగులురంగులుగా సాగాయి. కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ చక్రపాణి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పిల్లలను ప్రోత్సహించారు.

వ్యవసాయ శాఖ అధికారులకు శిక్షణ

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ వ్యవసాయ డివిజన్ కార్యాలయంలో నాలుగు మండలాల రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులు మండల వ్యవసాయ అధికారులకు ఒక రోజు శిక్షణా సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. రబీ లోపంటల బీమా, పీఎం కిసాన్ ఆధార్ బేస్డ్ పేమెంట్ సిస్టమ్ పోస్ట్ ఆఫీసు లో అకౌంట్ ఓపెన్ చేయడం, రైతుల ఈ కెవైసీ, సెల్ఫ్ రిజిస్టర్డ్ రైతుల అర్జీల పరిష్కారం పై చర్చించి తగు సూచనలు సలహాలు సందేహాలు నివృత్తి చేయడం జరిగింది.ఈ పంట నమోదు రైతుల జాబితా సిద్ధం చేసుకోవడం, ధ్రువ పత్రాల జారీ, రైతు సేవా కేంద్రం ద్వారా ఎరువుల పంపిణీ, పంట కోత ప్రయోగాల నిర్వహణ పై శిక్షణ ఇవ్వడం పంటల దిగుబడి ఎప్పటికప్పుడు ఈ కార్యాలయానికి నివేదించాలి. రబీ పంటలసాగు, తెగుళ్ళ,పురుగులు, సస్య రక్షణ చర్యలు పై కూలంకశంగా చర్చించడం జరిగింది. గ్యాప్ పొలం బడి, గ్యాప్ పొలం బడి, ఇన్ గ్యాప్ సర్టిఫికేషన్ ల ప్రయోజనాలు, ప్రోటోకోల్స్ వివరించటం జరిగింది. భూసార,సాగు నీటి పరీక్ష ప్రాధాన్యత గురించి రైతులకు భూసార పరీక్షా ఫలితాల ఆధారంగా ఎరువుల వాడకం,కలుగు ప్రయోజనాలు వివరించటం జరిగింది. ట్రై కోడర్మ విరిడి, సుడోమోనాస్ ఫ్లోరిసెన్స్ వంటి జీవ సంబంధ తెగుళ్ళ మందుల వినియోగం పెంచాలి, డెమోలు నిర్వహించి రైతులకు అవగాహన కల్పిం చడం ఎంతో అవసరం అని తెలిపారు. ఈ కార్యక్ర మం లో మండల వ్యవసాయ అధికారి సిద్ధవటం శ్రీ కే రమేష్ రెడ్డి, అట్లూరు మరియు గోపవరం మండల వ్యవసాయాధికారి శ్రీ జీ.రామక్రిష్ణయ్య, నాణ్యత పరీక్ష కేంద్రం వ్యవసాయ అధికారిణి శ్రీమతి బి. మాధురి, కార్యాలయ సిబ్బంది శ్రీ ఏస్. గై బు వలి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

.. దళితుల భూములు బొక్కేశారు

(మొదటి పేజీ తరువాయి) ఉంచుకొని తనకు సహకరించే అధికారులు ఎవరైనా రాకపోతారా అని ఎదురుచూస్తున్నా ఎప్పటికైనా నాకు న్యాయం జరుగుతుందని ఆశిస్తున్న దళితలను బెదిరిస్తూ పబ్బం గడుపుకుంటున్నారు అన్నీ తెలిసినప్పటికీ ఆక్రమణదారుడైన యర్రగాళ్ల గోపాలస్వామి ద్వారా లబ్ధి పొందిన అధికారులు కొందరు కుల సంఘాల నేతలను ఆశ్రయించి తనను సమస్య నుండి బయట పడవేసేందుకు సహకరిస్తే భారీ నజరానా అందజేస్తానని గోపాలస్వామి సన్నిహితుల దగ్గర వాపోతున్నట్టు సమాచారం ప్రస్తుతం అధికార పార్టీలో ఉన్న తమ సామాజిక వర్గానికి సంబంధించిన నేతలను ప్రసన్నం చేసుకొని అవసరమైతే మార్పునకు సైతం సిద్ధమేనని లీకులందించడం ఆశ్చర్యం అధికారం ఉంది కదా అని అందిన కాడికి దోచుకొని దళితుల నోరులు కొట్టి కోట్లు కొల్లగొట్టిన వైసీపీ నేతలు నేడు తమ తమ రిజిస్ట్రేషన్లు రద్దు చేసుకొని జైలుకు వెళ్లకపోతే చాలు దేవుడా అంటూ పలుకులు పలుకుతుండటం ప్రజలు అధికారంలో ఉన్న ప్రభుత్వం గమనించవలసిన అంశం అధికార పార్టీ అండ ఉంది కదా అని రెచ్చిపోయిన మండల డివిజన్ స్థాయి అధికారులకు జిల్లా స్థాయి ఐఏఎస్ అధికారులకు దిక్కు లేకపోతే తమ పరిస్థితి ఏంటని అంతర్మదనం చెందుతున్నారు.

ఏది ఏమైనా దర్జాగా కబ్జా చేయడం మా హక్కు అని రేచ్చిపోయిన వైసిపి నేతకు వారి అడుగులకు మడుగులవత్తిన అధికారులకు కూటమి ప్రభుత్వం చెల్లు చీటీ రాస్తుందని బద్వేలు ప్రజలు అంటున్నారు. తహసిల్దార్ ఉదయ భాస్కర్ రాజు వివరణ కోరగా భూమి ఆధార్ కార్డు ట్యాంపరింగ్ చేసి సేల్ డేడ్ చేశారని మా దృష్టికి వచ్చిందని ఆర్డిఓ దృష్టికి తీసుకువెళ్లి సబ్ రిజిస్టర్ ఫోన్ చేసి మీ సబ్ రిజిస్టర్ ఆఫీస్ పరిధిలో జరిగినది కాబట్టి వారిపైన పోలీస్ ఫిర్యాదుచేయమని తెలిపామన్నారు. పోలీస్ స్టేషన్ నుంచి మాకు వచ్చిన వెంటనే తదుపరి చర్యలు చేపడతామన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలివ్వాలి

(మొదటి పేజీ తరువాయి) చాలామంది పేదలకు ఇప్పటివరకు ఇళ్లస్థలాలు చూపలేదు. ప్రభుత్వం ఇచ్చే 1 సెంటు స్థలం పేదల నివాసానికి ఏమాత్రం సరిపోదని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ), ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బికెఎంయు)లు ఆనాడే వైసిపి ప్రభుత్వానికి చెప్పినప్పటికీ ఖాతరు చేయకుండా నాటి ప్రభుత్వం మొండిగా ముందుకెళ్లింది. కాకి లెక్కలతో 32 లక్షల మందికి ఇళ్లపట్టాలు యిచ్చినప్పటికీ పేదలు ఆ స్థలాలపట్ల సుముఖత చూపలేదు. పైగా ఇంటి నిర్మాణానికి ఇచ్చే ఆర్థిక సహాయం కూడా కేవలం రూ.1,80,000/-లు మాత్రమే ప్రకటించారు. ఆ ఆర్థిక సహాయంతో పునాదులు కూడా పూర్తిచేయలేమని పేదలెవ్వరూ కూడా ఇంటి నిర్మాణం చేపట్టలేదు. వైసిపి ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇళ్లస్థలాలు, పట్టాలు నిరుపయోగంగా మారాయి. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల చొప్పున ఇళ్లస్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కూడా ముఖ్యమంత్రి అదేవిధంగా హామీ ఇస్తూ, ఇంటి నిర్మాణానికి రూ. 4 లక్షల చొప్పున ఇస్తామని చెప్పడం జరిగింది. ఇంటి స్థలాల కేటాయింపుపట్ల చంద్రబాబు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సానుకూలమే. సిమెంటు, ఇసుక, ఇటుక, ఇనుము, కంకర తదితర సామాగ్రి ధరలు పెరిగిన రీత్యా రూ. 5 లక్షలకు పెంచి గృహ నిర్మాణానికి మంజూరు చేయాలి. పేదల ఇళ్ల నిర్మాణానికి సిమెంట్, ఇసుక, ఇనుము, ఇటుక, కంకర ప్రభుత్వమే ఉచితంగా సరఫరా చేయాలి. ఇళ్లస్థలాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పట్టణాల్లో, గ్రామాల్లో నివాసయోగ్యంగా, గృహ నిర్మాణానికి అనువైన ప్రాంతాలను గుర్తించాలి. గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఏర్పాటుచేసిన లే-అవుట్లను మార్పుచేసి పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు చొప్పున ఇళ్లస్థలాలను కేటాయించాలి. రోడ్లు, విద్యుత్, త్రాగునీరు, డ్రైనేజీ పారుదల వంటి మౌలిక సౌకర్యాలు కల్పించాలి. పేదలకు ఇళ్లస్థలాలు, ఇళ్ల నిర్మాణం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ), ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నవంబర్ 18వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామ/వార్డు సచివాలయాల వద్ద పేదలతో వ్యక్తిగత అర్జీలు అందించి, ఆందోళన కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది. ఇప్పటికే పట్టణాల్లో 1 సెంటు పట్టా ఉన్నవారు 2 సెంట్ల కొరకు, గ్రామాల్లో ఒకటిన్నర సెంట్లకు పైబడి పట్టా ఉన్నవారు 3 సెంట్ల కొరకు దరఖాస్తులు చేయాలనీ ఇళ్లస్థలాలు లేనివారు కొత్తగా తమ వ్యక్తిగత అర్జీలతో ఈ ఆందోళన కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్ వెంకట శివ, సుబ్రహ్మణ్యం, వి వీరశేఖర్, జి వేణుగోపాల్, కేసిబాదుల్లా, జి మద్దిలేటి, పి మల్లికార్జున, లింగన్న, వలరాజు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఉరుసు మహోత్సవాలు

విశాలాంధ్ర- నందలూరు: నందలూరు గ్రామ పంచాయతీలో వెలసిన మగ్దూం బాబా దర్గా నందు ఈనెల 9 నుంచి 12వ తేదీ వరకు ఉరుసు మహోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు చిన్న పీఠాధి పతి హైదర్ సాహెబ్ తెలిపారు. ఈ సందర్భంగా హైదర్ సాహెబ్ మాట్లాడుతూ ఈనెల 9 వ తేదీన నిసాన్, 10వ తేదీన గంధం, 11వ తేదీన ఉరుసు,12 వ తేదీన జియరాత్ మహోత్సవ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉరుసు మహోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

ఒంటిమిట్ట పురవీధులకు వీధి దీపాల కాంతులు



విశాలాంధ్ర - ఒంటిమిట్ట : ఒంటిమిట్ట పంచాయతీలో పురవీధులకు కొత్త వీధి దీపాలతో కాంతులను కల్పిస్తున్నారు. పాత వీధి దీపాలకు మరవతులు చేపట్టి అవసరమైన చోట కొత్త దీపాలను ఏర్పాటు చేస్తు న్నారు. ఒంటిమిట్ట మాజీ సర్పంచ్ నరసిం హులు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

వసతి గృహ విద్యార్థినుల సమస్యలు పరిష్కరించండి : ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందులలోని లయోలా డిగ్రీ కాలేజ్ దగ్గర ఉన్నటువంటి సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినిలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినీల సమస్యలను పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు చంద్ర, సీపీఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకట రాములు డిమాండ్ చేశారు. ఆ మేరకు శుక్రవారం పులివెందుల పట్టణంలో సాంఘిక సంక్షేమ సహాయాధికారి రామాంజనేయులుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు వసతి పొందుతూ చదువుకుంటున్నారు అయితే విద్యార్థులు కనీస సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నారని కొంతమంది విద్యార్థులకు నాలుగు బాత్రూములు సరిపోవడం లేదని అలాగే అన్నం సరిగా ఉండడం లేదని తెలిపారు. మధ్యాహ్నం లంచ్ బాక్స్ లో అన్నం తక్కువగా పెడుతున్నారని పేర్కొన్నారు. సమస్యను పరిష్కరించాలని ఆర్థిక స్తోమత లేక వసతి గృహంలో వసతి పొందుతున్న విద్యార్థులకు మంచి ఆహారం మంచి వసతి సౌకర్యాలు అందేలా చూడాలని వినతిపత్రంలో కోరినట్లు వారు వెల్లడించారు.

సత్యనారాయణ నేత్ర దానం

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణ పరిధిలోని రంగారెడ్డి వీధికి చెందిన నారాయణ సత్యనారాయణ (61 సంవత్సరాలు) శుక్రవారం నేత్రదానం చేశారు. ఆయన మరణించడంతో ఆయన భార్య పద్మావతి, కుమారుడు సుమన్, కుమార్తె సునంద, కోడలు పుష్ప వల్లి, అల్లుడు రాఘవేంద్ర లు నేత్రదానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజుకు సమాచారం ఇవ్వడం తో మృతుని ఇంటి వద్దకు వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియాలను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి కి పంపినట్లు రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషి మరణానంతరం నేత్రాలు మట్టిపాలు కాకుం డా కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని, కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు వయసు పరిమితం లేకుండా ఎవరు మరణించిన నేత్రదానం చేసేందుకు 996650 9364 లేదా 7093204537 లకు సమాచారం ఇచ్చి మనిషి మరణానంతరం మట్టిలో కలిసి పోయే నేత్రాలు దానం చేసి అంధుల కు చూపు ఇచ్చే ఈ బృహత్కార్యాన్ని ప్రతి కుటుంబం ఒక కుటుంబ సంప్రదాయం గా అలవరచుకుని అంధ రహిత సమాజం కోసం పాటు పడాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు శివప్రసాద్, బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

పుట్టగొడుగుల తయారీపై శిక్షణ

విశాలాంధ్ర-వేంపల్లి: స్థానిక వైయస్సార్ డిగ్రీ కళాశాలలో కామర్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎంట్రా పెన్యూర్ షిప్ డెవలప్మెంట్ సెల్ భాగంగా ఈరోజు వై వి యూనివర్సిటీ పరిధిలో బయోటెక్నాలజీ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి గా పనిచేయుచున్న డాక్టర్ చంద్రమతి శంకర్ పుట్టగొడుల పెంపకంపై శిక్షణ ఇచ్చారు. ఇందులో భాగంగా విద్యార్థులకు ప్రత్యక్షంగా నేర్పిస్తారని. వేంపల్లి డిగ్రీ కళాశాలలోఫైనల్ ఇయర్ బీకాం చదువుతున్న విద్యార్ధిని విద్యార్థులు హాజరైనారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి యోగాం జనేయులు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంట్రా పెన్యూర్షిప్ డెవలప్మెంట్ సెల్ కన్వీనర్ డాక్టర్ సి మల్లేశ్వరమ్మ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు ప్రత్యేకమైన స్కిల్స్ నేర్పించడం ద్వారా భవిష్యత్తులో మంచి ఎంట్రా పెన్యూర్ గా ఎదగగలరని సూచించా రు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ప్రత్యక్షంగా మష్రూమ్స్ ఏ విధంగా తయారు చేయాలో ట్రెనింగ్ ఇచ్చారు. కార్యక్రమంలో శ్రావ్య, విజయలక్ష్మి పాల్గొన్నారు.

ఉచితంగా క్యాన్సర్ పరీక్షలు

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : ప్రతి మనిషికి ప్రభుత్వం ఉచితంగా క్యాన్సర్ పరీక్షలు నిర్వహిస్తుందని బద్వేల్ డివిజన్ డిప్యూటీ డీఎంహెచ్ మల్లేష్, పేర్కొన్నారు.గురువారం ఆయన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు నేషనల్ క్యాన్సర్ అవేర్నెస్ డే ర్యాలీకి ముఖ్య అతిథిగా హాజరై ఈ సమావేశం ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాల వరకు ప్రజలు ఉచితంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్యాన్సర్, వైద్య పరీక్షలు చేయించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం లో ప్రజల కోసం ఉచిత వైద్య పరీక్షలు చేస్తుందని ప్రతి ఒక్కరు పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి సంపత్ కుమార్, సూపర్వైజర్ పుష్పరాజు, రమణమ్మ, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్ మాధవ, సిహెచ్ఓలు, ఆశా కార్యకర్తలు హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర - జమ్మలమడుగు : జమ్మలమడుగు పట్టణం మరియు మండలంలో శనివారం ఉదయం 8:30 నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు ఐదు గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు జమ్మలమడుగు విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.రాజగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. మరమ్మతులు కారణంగా విద్యుత్ అంతరాయం కలుగుతుందని వ్యాపారస్తులు, రైతులు, పారిశ్రామికవేత్తలు మరియు ప్రజలు సహకరించాలని వారు కోరారు.

ఎమ్మార్సీ స్టాఫ్ జీతాలు, పాఠశాల నిర్వహణ గ్రాంట్లు విడుదల చేయాలి: ఎస్టీయూ

విశాలాంధ్ర-వేంపల్లి: కడప జిల్లా యందలి యం.ఆర్.సి స్టాఫ్ జీతాలు మరియు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల నిర్వహణా గ్రాంట్ లను వెంటనే విడుదల చేయాలని ఎస్టీయూ కడప జిల్లా శాఖ డిమాండ్ చేసింది. ఎస్టీయూ జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఇలియాస్ భాష సంగమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అపార్ నమోదు ప్రక్రియలో కడప జిల్లా ఆరవ స్థానంలో ఉన్నప్పటికీ సరైన లక్ష్యాన్ని చేరుకోలేదని నెపంతో జిల్లాలోని మండల రిసోర్స్ సెంటర్లో నందు పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు సీఆర్పీలు ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ల అలాగే సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగుల జీతభత్యాలను చెల్లించకుండా పెండింగ్లో ఉంచారన్నారు. ఎంతో ఒత్తిడిలో నిర్విరామంగా జిల్లాలోని ఉపాధ్యాయులతో సమన్వయంతో వారు పని చేస్తూ రాష్ట్రంలోని 26 జిల్లాలలో కడప జిల్లాను ఆరో స్థానంలో నిలిపారని ఆ చిరు ఉద్యోగుల జీతభత్యాలు ఆపటం న్యాయం కాదని సెలవిస్తూ తక్షణం జీతాలు విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.

అలాగే గత రెండు సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలలో నిర్వహణ గ్రాంట్లు లేక ప్రధానోపాధ్యాయులు ఎంత ఇబ్బందు లకు గురయ్యారని ప్రస్తుత ప్రభుత్వం అన్ని పాఠశాల లకు నిర్వహణ గ్రాంట్ లు మంజూరు చేసిందని అయినప్పటికీ ఒక కడప జిల్లాలో మాత్రమే పాఠశాలలకు ఇంకను కూడా గ్రాంట్లు విడుదల చేయలేదని ఒకసారి గ్రాంట్లు వెనక్కి వెళ్ళిపోతే తిరిగి తెచ్చుకోవడం చాలా కష్టం కాబట్టి జిల్లా అధికారులు వెంటనే పాఠశాలలకు నిర్వహణ గ్రాంట్లు విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని ఎస్టీ ప్రతినిధులు కోరారు.

వేంపల్లిలో దుమ్ము కాలుష్యాన్ని అరికట్టండి: తులసిరెడ్డి

విశాలాంధ్ర- పులివెందుల: వేంపల్లిలో ప్రతి రోజు దుమ్ముతో కూడిన తుపా ను వస్తుందని ఏఐసీసీ ముఖ్య అధికార ప్రతినిధి తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. ఈ విషయమై ఆయన శుక్రవారం పులివెందుల పట్టణంలో రోడ్లు భవనాలశాఖ ఈఈ మాధవీతో చర్చిం చారు. అనంతరం తులసిరెడ్డి మాట్లాడుతూ రోడ్ల విస్తరణ, డ్రైనేజీ పనులు అర్థాంతరంగా నిలిచిపోయిన కారణంగా చాప్రజలు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారన్నారు. ఏడాది కాలంగా వేంపల్లి ప్రజలు భూలో కంలో యమలోకం చూస్తున్నారన్నారు. రాజస్థాన్,డిల్లీ ప్రాంతాలలో అప్పుడప్పుడు ఇసుక తుఫానులు వస్తుంటాయని వింటుంటాం. కానీ వేంపల్లి లో ప్రతిరోజూ దుమ్ము తుఫాన్లు వస్తుంటాయని ఎద్దేవా చేశారు. ఈ దుమ్ము, దూలి వల్ల శ్వాసకోశ వ్యాధులు,చర్మ వ్యాధులు, అనేక వ్యాధులతో ప్రజలు సతమత మవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. తిను బండారాలు,ఆహార పదార్థాలు పూర్తిగా దుమ్ము, దూళితో కలుషితమవుతున్నాయ్ .పాదచారులు, వాహన చోదకులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. పై రోడ్డు పనులు వీలయినంత త్వరగా పూర్తి చేయాలని తులసిరెడ్డి అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న, అమర్‌నాథరెడ్డి ఉన్నారు.

బ్రహ్మంగారి భక్తులకు ప్రత్యేక సౌకర్యాలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం : ప్రముఖ పుణ్యక్షేత్రమైన వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయానికి వచ్చే భక్తులకు ప్రత్యేకంగా వసతి సౌకర్యాలు ఏర్పాట్లను ఆలయ ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ ఏర్పాటు చేశారు. అందులో భాగంగానే బ్రహ్మంగారి శాశ్విత అభివృద్ధి జరిగే వివిధ శాశ్వత పూజలు వివరాలను చందా రూపంగా చెల్లించేందుకు, ఎస్‌బిఐ స్టేట్ బ్యాంక్ నెంబర్, వాట్సాప్ నెంబర్, 9502986023, 9652216023, అకౌంట్ నెంబర్ 308305 43596, ఐఎఫ్ఎస్సి కోడ్, ఎస్‌బిఐ నెంబర్ 12672కు బ్రహ్మంగారిమఠం భక్తులు పంపిస్తే వారికి రసీదును పొందవచ్చు అభివృద్ధికి కృషి పాత్రులు కాగలరు అని కోరుకుంటున్నా మన్నారు. అందులో భాగంగానే ఆలయ ప్రాంగణంలో భక్తులకు అందుబాటులో స్టేట్ బ్యాంకు సంబంధించిన క్యూ ఆర్ కోడ్ అందుబాటులో ఆన్లైన్ ద్వారా సేవలను అందుబాటులో భక్తులకు ఉండేవిధంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో దేవస్థానం మేనేజర్ వారి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఎర్రచందనం స్మగ్లర్ అరెస్ట్

12 ఎర్రచందనం, దుంగలు,కారు స్వాధీనం- 8 మంది కూలీలు పరార్

విశాలాంధ్ర- సిద్ధవటం : సిద్ధవటం రేంజ్, సిద్ధవటం బీట్ లోని, బద్రి కోన అటవీ ప్రాంతంలో 12 ఎర్రచందనం దుంగలు,కారును స్వాధీనం చేసు కొని, స్మగ్లర్ వెంకటేష్ ను అదుపులోకి తీసుకున్నామని సిద్ధవటం అటవీ క్షేత్ర అధికారి కళావతి తెలియజేశారు. స్థానిక అటవీ శాఖ కార్యాలయంలో శుక్రవారం ఆమె మాట్లాడుతూ తమకు అందిన సమాచారం కడప డీఎఫ్ఓ వినీత్ కుమార్ ఆదేశాల మేరకు మేరకు తాము తమ సిబ్బందితో గురువారం రాత్రి సిద్ధవటం బీట్‌లోని బద్రి కోన అటవీ ప్రాంతంలో తనిఖీలు చేశామన్నారు. కొందరు వ్యక్తులు ఎర్రచందనం దుంగలను అక్రమ రవాణా చేసేందుకు కారులో దుంగలను లోడ్ చేస్తుండగా తమ సిబ్బందిని చూసి పరార్ అయ్యారు అని అన్నారు. వారిని వెంబడించి దాడులు చేసి స్మగ్లర్ వెంకటేష్ ను అదుపులోకి తీసుకున్నామన్నారు అక్కడ లభ్యమైన12 ఎర్రచందనం దుంగలను,కారును స్వాధీనం చేసుకున్నామని అన్నారు. పట్టుబడిన స్మగ్లర్లు ను విచారించగా నా పేరు వెంకటేష్ మాది నెల్లూరు జిల్లా కలువాయి మండలం తిరుమల పాదు గ్రామం అని తెలిపాడని అన్నారు. అంతేకాకుండా బెంగళూరుకు చెందిన, హయాజ్ నాకుకారుతో పాటు8 మంది కూలీలను అప్పజెప్పి ఎర్రచందనం దుంగలు తీసుకురావాలని వెంకటేష్ విచారణలో తెలిపారని తెలిపారు. అంతేకాకుండా పరార్ అయిన 8 మంది కూలీల కోసం అటవీ సిబ్బంది విస్తృత గాలింపు చర్యలు చేపట్టామని అన్నారు. పట్టుబడిన ఎర్రచందనం దుంగల బరువు 274 కిలోలు ఉండగా వీటి విలువ రూ,76,120 చేస్తాయని అన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి వెంకటేష్ ను తిరుపతి కోర్టుకు హాజరు పరుస్తున్నామని ఫారెస్ట్ రేంజ్ అధికారి కళావతి అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజర్ ఓబులేసు, ఎఫ్ బి ఓ పెంచల రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి,ఏబి ఓ,హైమావతి, బేస్ క్యాంప్ సిబ్బంది, స్ట్రైకింగ్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

టిప్పర్ ఢీ కొని వ్యక్తి దుర్మరణం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో శుక్రవారం ఉదయం టిప్పర్ ఢీకొన్న ఘటన లో స్కూటరిస్టు గుత్తి రామచంద్రారెడ్డి(72) మృతి చెందడం జరిగింది. ప్రొద్దుటూరు వైపు వెళుతున్న వేగంగా వచ్చి రిటైర్డు విద్యుత్ ఉద్యోగి అయిన రామచంద్రారెడ్డిని బలంగా ఢీకొనడంతో దుర్మరణం పాలయ్యాడు. ఎర్రగుంట్ల పోలీసు లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుంట్ల మండల పరిధి, ఆయా సబ్‌స్టేషన్ల పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు తెలియ జేయడమేమనగా నేడు శనివారం కోగటం, కెవిపల్లె, మాలేపాడు, చిన్నదండ్లూరు, ఆర్టీపీపీ, సిరిగేపల్లి, చిలమకూరు, కలమల్ల సబ్‌స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏపీఎస్‌పీడీసీఎల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిరణ్‌కుమార్ తెలిపారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఇందుకు ప్రజలు సహకరించాలని కోరారు.

దోమలు బాబోయ్..దోమలు

(మొదటి పేజీ తరువాయి) ఉత్పత్తి ఆగిపోదు. జమ్మలమడుగు పట్టణ జనాభా అంతకంతకు పెరుగుతున్న యంత్రాంగం సంఖ్య మాత్రం పెరగడం లేదు. ఇందుకు అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు. సామర్థ్యం తక్కువ ఉన్న చిన్న యంత్రాలను ఉపయోగిస్తున్నారు. దోమల నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా ఫాగింగ్ చేస్తున్నామని అధికారులు చెపుతున్నప్పటికీ ఆచరణలో ఎలాంటి ఫలితాలు కనిపించడం లేదు.

మహా ప్రభో పొగ పెట్టండి:

ఎత్తపువారి కాలనీలో పలు చోట్ల కొద్దిపాటి వర్షానికి నీరు నిలిచి నిలువ ఉంటుంది. ఈ ప్రాంతాలు దోమలకు ఆవాసాలుగా మారాయి. దీంతో రోగాలు బారిన పడుతున్నాం. వార్డుల్లో నిత్యం ఫాగింగ్ చేయడంతో పాటు లార్వా దశలో దోమలు నిర్మూలనకు చర్యలు తీసుకోవాలి.

అనురాధ, జమ్మలమడుగు:

అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్నాం

ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న ప్రాంతాలలో ఫాగింగ్ చేసి చాలా కాలం అవుతుంది. సాయంత్రం సమయాలలో ఆరుబయట కూర్చోలేకపోతున్నాం. వీధుల్లో ఎక్కడ చూసినా మురుగే కనిపిస్తుంది. మురుగు నీరు అంతా ఈ ప్రాంతంలో చేరి ప్రవహించేందుకు ఇబ్బందికరంగా మారింది. వ్యర్థాలతో డ్రైనేజీలు ఉండడంతో మురుగు నీరు ప్రవహించేందుకు ఇబ్బందికరంగా మారింది. పందుల బీరులతో దోమలు మరింత వ్యాప్తి చెందుతున్నాయి. చిన్న, పెద్ద అనే తేడాలు లేకుండా రోగాల బారిన పడుతున్నాం.

లక్ష్మి, జమ్మలమడుగు.

స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి :సీపీఐ

విశాలాంధ్ర - మైలవరం : మండలంలోని మైలవరం, వేపరాల, దొమ్మర నంద్యాల గ్రామాలలో మలుపుల వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని సిపిఐ కార్యదర్శి కృష్ణ సహాయ కార్యదర్శిలు వెంకటరమణ మునిరెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం నాడు మైలవరం తహసీల్దార్ లక్ష్మీనారాయణ వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఐ నేతలు మాట్లాడుతూ మైలవరం, వేపరాల, దొమ్మర నంద్యాల గ్రామాలలో మలుపులు విపరీతంగా ఉన్నాయని ఆ ప్రాంతంలో వాహనాలు నిదానముగా పోకుండా అత్యధిక వేగంతో పోవడం వల్ల నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని అందువల్ల ప్రమాదాలు జరిగేప్రాంతాలలో స్పీడ్ బ్రేకర్స్ లు ఏర్పాటు చేయాలని కోరారు.ప్రమాదాలు జరుగుతున్న అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం మంచి పద్ధతి కాదని పేర్కొన్నారు. ప్రమాదాలు నివారించాలంటే తక్షణమే అధికారులు స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయాలని అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు శ్రీనివాసులు, సుబ్బన్న, మధు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛందంగా ప్రజలు సభ్యత్వాన్ని తీసుకుంటున్నారు: ఎమ్మెల్యే

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : టిడిపి సభ్యత్వ నమోదు ప్రజల స్వచ్ఛందంగా చేయించుకుంటున్నారని రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలుగు దేశం పార్టీపై నమ్మకంతో ప్రజలు విరివిగా సభ్యత్వాలు నమోదు చేయించుకుంటున్నారని ఎమ్మెల్యే మాధవి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం 1,2వ డివిజన్ సంబంధించి టిడిపి సభ్యత్వ నమోదు శివాలయం సమీపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సభ్యత్వం తీసుకున్న వారికి రూ.5 లక్షలు ప్రమాద బీమా వర్తిస్తుందని పేర్కొన్నారు. టిడిపి బలోపేతానికి నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని చెప్పారు. . వైసీపీ దౌర్జన్యాలకు అడ్డుకట్ట వేస్తామని పేర్కొన్నారు. వైసీపీ నాయకులు మహిళలను అఘోరపరుస్తున్నారని తెలిపారు. కార్పొరేషన్ లో మహిళా ఎమ్మెల్యేకి కుర్చీ లేకుండా చేశారని విమర్శించారు కార్యక్రమంలో టి.కృష్ణారెడ్డి ఎద్దుల శంకర్, ఇ. చైతన్య, రాజా, నాగేశ్వర రావు, మురికినాటి శ్రీధర్, బాబు, ఆకుల రాజమోహన్, పుల్లయ్య, కృష్ణ, అడవాల రాజా, రమేష్, కృష్ణయ్య, స్థానికులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే గ్రామసభ

విశాలాంధ్ర- రామాపురం: గ్రామంలో ఇటీవల జరిగిన రీ సర్వే తో ఏర్పడ్డ భూ సమస్యల పరిష్కారానికి గ్రామ సభ ఏర్పాటు చేయడం జరిగిందని డిప్యూటీ తాసిల్దార్ కృపావతి అన్నారు. మండలంలోని కుమ్మరపల్లి గ్రామం లో రీ సర్వేలో ఏర్పడ్డ భూ సమస్యల పరిష్కారానికి శుక్రవారం గ్రామ సభ ఏర్పాటు చేశారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుమ్మరపల్లి గ్రామంలో ఇటీవలి కాలంలో ఎకరాలు ఈ సర్వే 7448-94 ఎకరాములలో చేయడం జరిగిందని అన్నారు. ఈ రీసర్వే వల్ల గ్రామ ప్రజలకు ఎలాంటి భూ సమస్యలు ఉన్న గ్రామ సభ దృష్టికి తీసుకు రావాలని సమస్య పరిష్కరించడానికి రెవెన్యూ అధికారులు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ సమ్మద్ ఖాన్ మండల సర్వేయర్ మధుసూదన్ రెడ్డి. వీఆర్వో మహబూబ్ బాషా స్థానిక నాయకులు రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఫినో సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర -రాజంపేట: ఫినో పేమెంట్స్ బ్యాంకు తోనే విశ్వసనీయమైన ఆధార్ సేవలు పొందవచ్చునని ఆ సంస్థ ప్రతినిధి భాస్కర్ శుక్రవారం మీడియాతో తెలియజేశారు. కొందరు వ్యక్తులు కక్షపూరితంగా తమపై చేస్తున్న ఆరోపణలను ఖండిస్తూ శుక్రవారం ఫినో బ్యాంకు సంస్థ ప్రతినిధి భాస్కర్ పాత్రికేయులతో మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంత ప్రజలు ఆధార్ కార్డు సేవలను సంస్థ నిర్ణయించిన అతి తక్కువ ధరలకే పొందవచ్చునని తెలిపారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలలోని పేద, మధ్యతరగతి ప్రజలకు ఆధార్ సేవలు విస్తృత పరచాలన్న సత్సంకల్పంతో ముందుకొచ్చిన తమ సంస్థ ఎక్కడ ఎటువంటి పొరపక్షాలకు తావు లేకుండా ప్రజలకు విస్తృత సేవలు అందిస్తోందని వివరించారు. కొందరు పనిగట్టుకుని తమ సంస్థ పై బురద జల్లేందుకు ప్రయత్నిస్తున్నారని, ప్రజలు దళారుల ను నమ్మి మోస పోకుండా నేరుగా తమ సంస్థ సంప్రదించి సేవలను సద్వి నియోగం చేసు కోవాలని కోరారు. తాము అందించే సేవలకు గానూ అధిక ధరల వసూళ్లకు వసూ ళ్లకు పాల్పడి నట్లు ఎవరైనా రుజువు చేస్తే ఎటువంటి చర్యల కైనా తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. పనిగట్టుకుని కొందరు తమపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నవారు ఒక్కసారి సంస్థకు వచ్చి సేవలు పొందిన ప్రజలను విచారించుకొని తర్వాత ఆరోపణలు చేయాలని హితవు పలికారు. కేంద్ర ప్రభుత్వం చే గుర్తించబడిన తమ సంస్థ విలువలకు కట్టుబడి ఎల్లప్పుడూ విశ్వసనీయతతో వ్యవహరిస్తుందని, ప్రజలు తమ సంస్థ అందించే ఆధార్ మరియు ఇతర సేవలను విరివిగా వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

పురపాలక ఉపాధ్యాయుల పదోన్నతుల షెడ్యూలు అమలు చేయండి: ఎస్టీయు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పాఠశాల విద్యాశాఖ విడుదల చేసిన మున్సి పల్ ఉపాధ్యాయుల పదోన్నతుల షెడ్యూల్ ఏ ఆటంకం లేకుండా జరుగుతోందని కడప జిల్లాలో మాత్రం షెడ్యూల్ అమలు వాయిదా బాటలో ఉందని వెంటనే ముందుగా ప్రధానోపాధ్యాయుల పదోన్నతుల సంబంధించి తుది సీనియారిటీ జాబితా విడుదల చేసి పదోన్నతులు చేపట్టాలని ఎస్ టి యు ఏపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కంభం బాలగంగారెడ్డి మరియు కడప జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఇలియాస్ భాషా సంగమేశ్వర్ రెడ్డి శుక్రవారం కడప జిల్లా డీఈవో మీనాక్షి కి విజ్ఞప్తి చేశారు. దీనిపై డీఈఓ గారు స్పందిస్తూ శనివారం నాటికి ఫైనల్ సీనియారిటీ లిస్టు విడుదల చేసి సర్టిఫికెట్ వెరిఫికేషన్ తో పాటు పదోన్నతులు చేపడుతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్టియు ప్రతినిధులు మాట్లాడుతూ ఉపాధ్యా యులకు ప్రధానోపాధ్యాయులకు ఇస్తున్న శిక్షణా తరగతులను రెసిడెన్షి యల్ విధానంలో కాకుండా నాన్ రెసిడెన్షియల్ విధానంలో నిర్వహిం చేలా ఎస్ టి యు ప్రాతినిధ్యాన్ని రాష్ట్రం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లవలసిందిగా డీఈఓగారిని కోరారు. అలాగే అపార్ నమోదు ప్రక్రియలో కడప జిల్లా 6 వ స్థానంలో నిలిపినందుకు అభినందిస్తూ ఈ క్రమంలో నిర్విరామంగా కృషి చేస్తున్న స్టాఫ్ కు మరియు సమగ్ర శిక్ష ఉద్యోగులకు అక్టోబర్ నెల జీతాలను విడుదల చేయాలని కోరారు. దీనిపై డి ఈ ఓ సానుకూలంగా స్పందించి ఈరోజు జీతాలు విడుదల చేస్తామని చెప్పారనీ తెలిపారు.

ఉపాధి హామీ పనులను తనిఖీ చేసిన ఏపీఓ

విశాలాంధ్ర- సిద్ధవటం : మండలంలోని శాఖరాజు పల్లి మిట్ట ప్రాంతంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను శుక్రవారం ఏపీవో ఆకస్మిక తనిఖీ చేసి కూలీల వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ సర్వే నెంబర్ 405 ప్రాంతంలో గత రెండు వారాలు నుండి వంకల పూడిక పనులు జరుగుతున్నాయని కూలీలకు పని దినములలో పనులు కల్పించే విధంగా గుర్తించామని పూడిక పనుల ద్వారా కొండ ప్రాంతంలో కురిసిన వర్షపు నీరు చెరువు ప్రాంతంలోకి వెళ్లే విధంగా వెసులుబాటు అవుతుంది అని రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాసులు కూలీలు పాల్గొన్నారు.

ద్విచక్రవాహనాల చోరులు అరెస్టు

25 వాహనాలు స్వాధీనం- యర్రగుంట్ల పోలీసులకు ఎస్పీ అభినందనలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మన రాష్ట్రంలోని పలు ప్రాంతాలతో పాటు తమిళ నాడు, కర్ణాటక రాష్ట్రాల లో ద్విచక్ర వాహనాలను చోరీ చేసిన నలుగు రు యువకులను ఎర్రగుంట్ల పోలీసులు అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.25లక్షలు విలువ చేసే 25 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఎర్రగుంట్ల పోలీసుస్టేషన్ పరిధితో పాటు ప్రొద్దుటూరు, గుత్తి, గుంతకల్లు, డోను, విజయవాడ, ధర్మవరం, కర్ణాటక, తమిళనాడు ప్రాంతాల లోని రైల్వేస్టేషన్లు, బస్టాండ్లు, షాపింగ్మాల్స్, ఆసుపత్రు లు, పార్కింగ్ ప్రదేశాలలో నిలిపి ఉన్న ఖరీదైన ద్విచక్ర వాహనాలను ఏడాది కాలంగా వీరు వరుసగా దొంగత నాలు చేస్తున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. నంద్యా ల, అనంతపురం జిల్లాలకు చెందిన మొకల గురివిరెడ్డి, షేక్ చిన్నహాజీ బాష, షేక్ ఇమామ్ హుసేన్, బొడ్డుబోయిన నాగేష్‌లను ఎర్రగుంట్ల పోలీసులు ప్రొద్దుటూరు రోడ్డులోని రామాంజనేయపురం గ్రామ జంక్షన్ వద్ద అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా సీఐ నరేష్‌బాబు మాట్లాడుతూ విలాస జీవితాల కు అలవాటుపడిన యువ కులు చోరీలకు పాల్పడడం దారుణమన్నారు. ఈ ప్రాంత ప్రజలు తమ ద్విచక్ర వాహనాల చోరీలకు గురి కాకుండా వాహన ముందు టైరుకు తాళం అమర్చు కోవాలని సూచించారు. ఇదిలా ఉండగా చోరులను అదుపులోకి తీసుకున్న సీఐ నరేష్ బాబు, ఎస్ఐ నాగ మురళి, ఏఎస్ఐ గురుశంకర్, హెడ్‌కానిస్టేబుల్ ఆల్‌ఫ్రెడ్, కానిస్టేబుళ్లు గోపాల్, రాఘవరెడ్డి, చంద్ర, లక్ష్మీనారాయణ, ఖాదర్‌వల్లి, సంజీవ రాయుడు, రామచంద్ర, సుబ్బయ్య, రాఘవేంద్రారెడ్డి, హరినాథ్‌రెడ్డి, కాశన్నలను జిల్లా ఎస్పీ, డీఎస్పీలు ప్రత్యేకంగా అభినందించారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

విశాలాంధ్ర - ఖాజీపేట: ఖాజీపేట విద్యుత్ సబ్ స్టేషన్లో చేపట్టనున్న మరమ్మత్తుల కారణంగా శనివారం విద్యుత్ అంతరాయం కలుగుతుందని ట్రాన్స్ కో ఇన్చార్జ్ ఏఈ నాగరాజు తెలిపారు. మండల విద్యుత్ వినియోగదారులకు ఉదయం 8:00 నుండి మధ్యాహ్నం 1:00వరకు విద్యుత్ కు అంత రాయం ఉంటుందని ఈ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని ఖాజీపేట ఏఈ నాగరాజు కోరారు. నాణ్యమైన, మెరుగైన విద్యుత్ సరఫరాకు జరుగుతున్న మరమ్మత్తుల కార ణంగానే సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఇన్చార్జి ఏఈ నాగరాజు తెలిపారు.

రైతులకు సాగునీరు..

(మొదటి పేజీ తరువాయి) అడిగి తెలుసుకున్నారు. అలాగే జిల్లాలో వ్యవసాయ పరిస్థితులు ఖరీఫ్,రబీ సీజన్లో ఏ పంటలు సాగు చేస్తున్నారు.వాటి ఉత్పత్తి, మార్కెటింగ్, స్టాక్ వంటి అంశాలపై వ్యవసాయ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆర్డీవోలు వ్యవసాయ, నీటిపారుదల శాఖలతో సమన్వయం చేసుకొని సమస్యలను పరిష్కరించుకుంటూ వారానికి ఒక సమావేశం నిర్వహించుకోవాలని సూచించారు. అలాగే జిల్లాలోని త్రాగునీటి వ్యవస్థను పటిష్టంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో కడప, బద్వేలు, జమ్మలమడుగు, ఆర్డీఓలు జాన్ ఇర్విన్, చంద్రమోహన్, సాయి శ్రీ, ఇరిగేషన్ ఇంజనీర్లు, వ్యవసాయ అధికారులు, గ్రౌండ్ వాటర్ అధికారులు,ఆయా మండల తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

..ఉపసంహరించుకోవాలి

(మొదటి పేజీ తరువాయి) వ్యవసాయ మోటార్లకు ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్లను బిగించే విధానం మానుకోవాలని, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరారు. ఈనెల 26న కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశ వ్యాపిత ఆందోళనలు విజయవంతం చేయాలని కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల, ప్రజా సంఘాల నాయకుల సమావేశం నిర్వహించారు. 2013 భూసేకరణ చట్టం అమలు చేయాలని. కనీస వేతనం రూ.26,000/- అమలు చేయాలని, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, డెయిలీవేజ్, 'కంటినెంట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చెయ్యాలని డిమాండ్ చేశారు. ఉపాధిహామీ పని దినాలను 200లకు పెంచి, రోజు వేతనం రూ.600/-లకు పెంచాలి, పట్టణ ప్రాంతాలలోను ఉపాధిహామీ చట్టం అమలు చేయాలని, అటవీ హక్కుల పరిరక్షణ చట్టంనకు సవరణ చట్టం 2023ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్ నర్సింహులు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, సిఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, ఏపీ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ నాయక్, ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శిలు వంగిమళ్ళ రంగారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి సుదీర్ కుమార్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సలీంభాషా, మురళి సిఐటీయు నాయకులు మాధవయ్య, రెడయ్య తదితరులు పాల్గొన్నారు.

అన్ని దానాల్లో అన్నదానం మిన్న

అధ్యక్షుడు లయన్ పి.శివారెడ్డి

విశాలాంధ్ర-రాయచోటి: లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో లండన్ నివాసస్తులు ఎం. లోకనాథ్ రెడ్డి ఆర్థిక సహాయంతో చిత్తూరు రోడ్డు మదనపల్లి రోడ్డు మార్గాన గుడిసెలలో నివసించే పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిం చడం జరిగిందని అధ్యక్షుడు లయన్ పి.శివారెడ్డి తెలిపారు. అనంతరం దాత లండన్ నివాసస్థులు ఎం.లోకనాథ్‌రెడ్డి మాట్లాడుతూ నా వంతుగా ప్రజలకు ఉపయోగపడే సేవ చేయాలనే ఉద్దేశంతోనే ఈ రోజు చిత్తూరు రోడ్డు, మదనపల్లి రోడ్డు మార్గాన గుడిసెలలో నివసించే పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అలాగే రాబోయే రోజులలో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి నా వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ లయన్ షేక్.మహమ్మద్, డిస్ట్రిక్ట్ చైర్మన్ లయన్ వి.హరీష్‌చంద్ర స్వామి, నందిని ట్రావెల్స్ వినోద్‌కుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారంతో ఆలయ అభివృద్ధి పనులు

విశాలాంధ్ర-సుండుపల్లె: మండల కేంద్రంలోని శ్రీ విరుపాక్ష శివాలయం,శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం, శ్రీ చెన్న కేశవ స్వామి, దేవాలయాల ప్రాంగణంలో దాతల సహకారంతో సిమెంట్ కాంక్రీట్ పనులు, ఆలయ ప్రాంగణంలో బండలు ఫ్యాన్లు, ఏర్పాటు చేశారు ఆలయానికి వచ్చే భక్తులు గోవింద మాలదారులు అయ్యప్ప మాలదారులకు వసతులను కల్పించి ఆలయాన్ని నిర్వాహకులు అభివృద్ధి పథంలో నడపడం సంతోష దాయకమని మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

జలాశయంలో బోటింగ్ ప్రారంభం

విశాలాంధ్ర - మైలవరం : మండల కేంద్రమైన మైలవరం లోని జలాశయం లో బోటింగ్ ను శుక్రవారం ఉదయం టీడీపీ ఇంచార్జి భూపేష్ రెడ్డి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా భూపేష్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నిరంతరం రాష్ట్ర అభివృద్ధికికృషి చేస్తున్నారని తెలి పారు. మండల అభివృద్ధికి మరింత కృషి చేస్తామని పేర్కొన్నా రు. మండలంలోని ప్రజలకు మరియు పర్యాటకులకు బోటింగ్ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని జలాశయం డి ఈ నరసిం హా మూర్తి, టీడీపీ ఇంచార్జి భూపేష్ రెడ్డి కోరారు. ఈ కార్యక్ర మంలో తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపిడిఓ రామచంద్రా రెడ్డి అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

స్మశాన వాటికకు ప్రహరీ గోడ నిర్మించండి

విశాలాంధ్ర-గాలివీడు: మండల కేంద్రంలోని సలాది వాండ్లపల్లి వాసుల స్మశాన వాటికకు ప్రహరీ గోడ నిర్మించాలని శుక్రవారం స్థానికులు యం.పి.డి. ఓ.జవహర్ బాబు కు వినతి పత్రం అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ స్మశాన వాటికకు ప్రహరీ గోడ లేకపోవడం వల్ల మండల కేంద్రంలోని వ్యర్థాలను,ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన పనికిరాని మట్టి,రాళ్ళను అక్కడ వేయడంతో స్మశాన వాటిక కనుమరుగు అయ్యే పరిస్థితి వచ్చిందన్నారు. వెంటనే అధికారులు,ప్రజా ప్రతినిధులు స్పందించి ప్రహరీ గోడకు నిధులు కేటాయించి పూర్తి చేయాలని కోరుతున్నారు.

మేయర్‌పై దురుసుగా ప్రవర్తించడం ఎమ్మెల్యేకు తగదు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : మేయర్ పై దురుసుగా ప్రవర్తించడం ఎమ్మెల్యేకి తగదని ఎమ్మెల్యేగా ఉదాత్తంగా వ్యవహరిం చాలంటూ మహిళ కార్పొరేటర్లు ఆవేదన వ్యక్తం చేశారు గురువారం నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశంలో నగర మేయర్ కె. సురేష్బాబు, ఇతర కార్పొరేటర్లపై దురుసుగా వ్యవహరించడం ఎమ్మెల్యే మాధవిరెడ్డికి తగదని పలువురు వైసీపీ మహిళా కార్పొరేటర్లు, మహిళా నాయకులు ఆరోపించారు. వైసీపీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కార్పొరేటర్లు ఎం.ప్రమీలారాణి, ఎం.మల్లేశ్వరి, శ్రీలేఖ, నాగమణి, లక్ష్మీదేవి, వై.మాధవి, కో-ఆప్షన్ సభ్యులు మరియు, పత్తి రాజేశ్వరి, మహిళా నాయకులు టిపి. వెంకట సుబ్బమ్మలు మాట్లాడుతూ ఎమ్మెల్యే మాధవిరెడ్డి తొలి సారి పాల్గొన్న మున్సిపల్ సమావేశంలో టీడీపీకి చెందిన కార్పొరేటర్లను అవమానించడాన్ని తాము జీర్ణించుకోలేకపోయామని అందుకే ఎమ్మెల్యేకు వేదికపై కుర్చీ వేయకూడదని తీర్మానం చేసుకున్నామని వారు తెలిపారు. సమావేశంలో తాటతీస్తా, తోలుతీస్తా, కక్కిస్తా అని అసభ్య పదజాలంతో మేయర్ను, కార్పొరేటర్లను ఆమె దూషించారని అన్నా రు. తొలి సమావేశంలో ఎమ్మెల్యే వ్యవహార శైలిని చూసే తమకు భద్రత కావాలని ఎస్పీని కలిసి విన్నవించామని అన్నారు. తాము సమావేశానికి కార్పొరేటర్లు మాత్రమే హాజరయ్యామని ఎమ్మెల్యే మాధవిరెడ్డి ముందస్తుగా వందలాది మంది కార్యకర్తలతో ర్యాలీగా కార్పొరేషన్కు చేరుకొని అందరినీ భయభ్రాంతులకు గురి చేసిందన్నా రు. సమావేశంలో అజెండాలోని విషయాలపై మాట్లాడ కుండా ఇతర అంశాలపై లేవనెత్తడం సరికాదని అన్నా రు. సమావేశంలో నిబంధనల ప్రకారమే తాము ప్రవ ర్తించామని చెప్పారు. ముందు ఇతరులను గౌరవిస్తే వారు కూడా గౌరవిస్తారని పేర్కొన్నారు. మహిళా ఎమ్మెల్యేగా తనకు అవమానం జరిగిందని మేయర్పై వ్యక్తిగత దూషణలకు దిగడం తగదన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే హుందాగా వ్యవహరించి ప్రజా సమస్యలపై పోరాటం చేస్తే తాము కూడా సహకరిస్తామని వారు తెలిపారు. నగరాభివృద్ధికి కృషి చేసి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలకు అమలు చేయాలని హితవు పలికారు.

పందిళ్ళపల్లిలో ముమ్మరంగా టిడిపి సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : మండల పరిధిలోని పందిళ్ళ పల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని రాష్ట్ర రవాణా,యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి , ఆయన సోదరుడు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ల సూచన మేరకు పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని పందిళ్ళపల్లి గ్రామంలో మండల యువ నాయకుడు యనమల మదన్ మోహన్ మరియు గ్రామ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా యనమల మదనమోహన్ మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 2024-26 సంవత్సరం గాను తెలుగుదేశం పార్టీ సభ్యత కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభిం చారని ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం పొందాలని సభ్యత్వం వల్ల కలిగే ఉపయోగాలను ప్రజలకు వివరిస్తూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలను భారీగా ప్రజల చేత చేపించారు. అలాగే వంద రూపాయలు తో సభ్యత్వం తీసుకోవడం వలన 5 లక్షల వరకు ప్రమాద బీమా పొంద వచ్చునని, వెనకబడిన కార్యకర్తల పిల్లలకు విద్యాపరంగా ఆర్థిక సాయం చేయడం, మరెన్నో ప్రయోజనాలను పొందవచ్చు అన్నారు. ఇప్పటికే రాయచోటి నియోజకవర్గంలో సభ్యత్వాలప రంగా లక్కిరెడ్డిపల్లి మండలం మొదటి స్థానంలో ఉండడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. మండలంలో ప్రతి ఒక్క ప్రజల చేత ప్రభుత్వ కార్యక్రమాలను నమోదు చేసి గ్రామస్థాయిలో తెలుగుదేశం పార్టీని పటిష్టం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మూగి వెంకటరమణ, సుబ్బారెడ్డి, షేక్ ఖాజా, శ్రీనివాసరాజు, బోనాల ధన , భాస్కర్ రెడ్డి, అమానుల్లా, జయచంద్ర, వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

దాతలు సేవలు ప్రశంసనీయం

విశాలాంధ్ర -కలసపాడు : గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థుల కోసం దాతలు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని ఎంఇఒ మస్తాన్ వలీ ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి కొనియాడారు. శుక్రవారం ఉదయం జడ్పీహెచ్ఎస్ ఇ.రామాపురం నందు సుమారు రూ. 15లక్షల వ్యయంతో నిర్మించిన భోజనశా లను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ కర్నాటక రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖలో సహాయ సంచాలకులుగా పనిచేస్తూ,పదవీవిరమణ చెందిన డా.గొంగళ్ రెడ్డి కాశిరెడ్డి తన సొంత గ్రామానికి తన వంతు సహకారంతో సుమారు రూ. 15లక్షల వ్యయం తో భోజనశాలను ఏర్పాటు చేయడం ఎంతో గర్వకార ణం అని వారు కొనియాడారు. ప్రధానోపాధ్యాయుడు ఎస్.కమాల్ అధ్యక్షతన ఘనంగా ఈ సమావేశం నిర్వహించారు. దాత డా. జి.కాశిరెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతం విద్యాపరంగా అభివృద్ధి చెందాలనే తపనతో ఈ కార్యక్రమానికి సహకారం అందించానన్నారు. భవిష్యత్తులో గ్రామ అభివృద్ధికి, పాఠశాల అభివృద్ధికి మరింత సహకారం అందిస్తానన్నారు. పాఠశాల అభివృద్ధికి సహకరించిన దాతలు జి.కాశిరెడ్డి, నంది గారి వెంకటసుబ్బారెడ్డి లను హెచ్ యం, ఉపాధ్యాయులు శాలువా, పూల మాల, మెమొంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యుడు నందిగారి వెంకటసుబ్బారెడ్డి, రిటైర్డ్ డీఎస్పీ వి.నరసింహారెడ్డి, సర్పంచ్ వెంకటయ్య,ఎస్ ఎం సీ చైర్మన్ సి.తులసి, రిటైర్డ్ డైటీషియన్ నాలి క్రిష్ణారెడ్డి, ఎస్టీయు నాయకులు యు.సుబ్రమణ్యం, వాకా చంద్రశేఖర్, బాలరాజు, బి.సుబ్బారెడ్డి, శేఖర్ బాబు, సత్యనారాయణ, వి.వి. క్రిష్ణారెడ్డి, వెంకటరెడ్డి, ప్రసాద్, మూల రామక్రిష్ణారెడ్డి, దాత బంధువులు పల్లె ఓబుల్ రెడ్డి, ఉమా మహేశ్వరరెడ్డి, టీచర్ రామ క్రిష్ణారెడ్డి,గంగసాని వెంకటరెడ్డి, గొంగళ్రెడ్డి వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు కె.శ్రీనివాసులు, సత్యనారాయణ, బ్రహ్మారెడ్డి, రవికుమార్, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొ న్నారు. దాత జి.కాశిరెడ్డి పాల్గొన్నవారికి, విద్యార్థినీ విద్యార్థులందరికి తిథిభోజనం ఏర్పాటు చేశారు.

కలెక్టర్‌ను కలిసిన ప్రముఖులు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన చెరుకూరి శ్రీధర్ ఐఏఎస్ ను టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు, జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్ ఛాంబర్ లో కలెక్టర్ మొక్కను అందజేశారు. జిల్లా పరి స్థితులపై కలెక్టర్‌కు శ్రీనివాసరెడ్డి వివరించారు. అలాగే మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా , కడప నగర మేయర్ సురేష్‌బాబు , మాజీ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ చైర్మన్ పులి సునీల్ , శుక్రవారం కలెక్టర్‌ను కలిశారు.

పిల్లలకు బుక్స్ పంపిణీ చేసిన వైస్ ఎంపిపి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మేజర్ గ్రామపంచాయితీ పరిధిలోని కోడూరు అరుంధతివాడ కు చెందిన కోడూరు గిరివర్మ పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం అరుంధతివాడ లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న చిన్న పిల్లలకు వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి చేతుల మీదుగా విలువైన బుక్స్ పంపిణీ చేయించారు.ఈ సందర్భంగా ధ్వజారెడ్డి మాట్లాడుతూ గిరివర్మ బుక్స్ కొని పిల్లలకు ఉచితంగా అందజేసి విద్యాభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమని కొనియా డారు.ఈ కార్యక్రమంలో వైసిపి సర్పంచులు ఆర్వీ రమణ, నాయని హరికృష్ణారెడ్డి, నాయకులు డివి రమణ, దమ్ము రఘు,మల్లు కృష్ణారెడ్డి, గౌతంరెడ్డి,గుండాల రవి,బత్తల సుబ్రమణ్యం తదితరులు పాల్గొని పిల్లలకు బుక్స్ అందజేశారు.

మహిళలకు అవకాశాలు కల్పిస్తే దేశానికి కీర్తి

విశాలాంధ్ర-కడప వైవీయూ : మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని వివక్ష చూపకుండా సమాన అవకాశాలు కల్పిస్తే సమాజానికి దేశానికి మరింత పేరు ప్రఖ్యాతులు తీసుకు వస్తారని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె. కృష్ణారెడ్డి అన్నారు. "మహిళలపై హింసపై ..సామాజిక చట్టపరమైన అవగాహన" అనే అంశంపై సదస్సు హుమానిటీస్ భవనంలోని మొల్ల సమావేశ మందిరంలో. ఈక్వల్ ఆపర్చునిటి సెల్ కన్వీనర్ ఆచార్య ఎం.ఎం.వినోదిని అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన వైవీయూ వైస్ ఛాన్సలర్ ప్రొ.కె.కృష్ణా రెడ్డి లింగ వివక్షను నిర్మూలించే దిశగా వై వి యు విద్యార్థులు ప్రయత్నం చేయాలని ఆకాంక్షించారు.

మహిళలపై గౌరవం లేని వ్యక్తి జగన్

టిడిపి జిల్లా అధికార ప్రతినిధి పి.మునిశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: సోషల్ మీడియాలో మహిళలు అని చూడకుండా నీచమైన ఫోటోలు మ్యాపింగ్ చేస్తూ పోస్ట్ చేసే వెధవలను మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి రక్షించేందుకు ప్రయత్నాలు చేయడం చూస్తుంటే వైసీపీ సైకో ఫ్యాక్టరీ ఏమైనా స్థాపించిందా అని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి పి.మునిశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం చాపాడులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్‌మోహన్ రెడ్డి సిగ్గు లేకుండా మరీ విచిత్రంగా మా ప్రభుత్వం వస్తే పోలీస్ అధికారులు ఎక్కడున్నా విడిచిపెట్టను అని మాట్లాడుతుంటే అయ్యా! జగన్‌మోహన్ రెడ్డి నీకు మహిళలు అంటే గౌరవం లేదా! ఇలా సైకోలకు సపోర్ట్ చేయడం నీకు సిగ్గుచేటు అని తెలియడం లేదా అని అన్నారు. 2029 ఎలక్షన్లకు వైసీపీ పార్టీ ఎమ్మెల్యేలుగా టికెట్లు తీసుకునే వారు కూడ లేకుండా పోతారు ఇది గుర్తుపెట్టుకోవాలని, ఇకనైనా మహిళలపై చేసే ఆకృత్యాలను సపోర్ట్ చేసే పని మానుకోవాలని అన్నారు.

పంజం కుటుంబానికి అండగా ఉంటాం -మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండలం అనంతరాజుపేట గ్రామపంచాయతీ తూర్పుపల్లికి చెందిన వైసిపి నాయకులు పంజం సందీప్ రెడ్డి తండ్రి అమర్ నాథ్ రెడ్డి మృతి చాలా భాదాకరం అ కుటుంబానికి అండగా ఉంటాం అధైర్యపడవద్దు అని వైసిపి సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు భరోసా ఇచ్చారు.శుక్రవారం ఎమ్మెల్యే అనంతరాజుపేట తూర్పుపల్లిలోని సందీప్ రెడ్డి స్వగృహానికి వెళ్లి తండ్రి అమర్ నాథ్ రెడ్డి మృత దేహంపై పూలమాలవేసి నివాళులు అర్పించారు.మృతికి సంతాపం వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు.వైసిపి సీనియర్ నాయకులు అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహ మండలి మాజీ ఛైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి,వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, జెడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ, సర్పంచులు ఆర్వీ రమణ,నాయని హరి కృష్ణారెడ్డి,దేశు మోహన్ రెడ్డి, తుమ్మల మత్తయ్య, అకేపాటి రంగారెడ్డి, పాలెంకోట చంద్రయ్య ,ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొని మృత దేహంపై పూలమాలవేసి నివాళులు అర్పించారు.

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వారిచే

వెలుగు సంస్థకు వ్యాన్ వితరణ

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లి మండలం, కోళ్ళబైలు పంచాయితీ నందు గల వెలుగు సంస్థకు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ డిప్యూటీ జనరల్ మేనేజర్ కైలాష్ కాంత్ మరియు బి . కొత్తకోట మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ అధినేత కృష్ణా రెడ్డి విచ్చేశారు. ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్ర ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ డిప్యూటీ జనరల్ మేనేజర్ కైలాష్ కాంత్ వెలుగు సంస్థకు విచ్చేయగా సెక్రటరీ యం. ఉదయ్ మోహన్ రెడ్డి, కన్వీనర్ ఆర్. భాగ్యలక్ష్మి పుష్ప గుచ్చాలతో ఘనస్వాగతం పలికారు. కైలాష్ కాంత్ దివ్యాంగుల ను ప్రేమతో పలకరించి, ప్రత్యేక పాఠశాల తరగతి గదులను పరిశీలించి వారి ప్రత్యేక విద్య నీ, బోధన విధానాన్ని గురించి తెలుసుకుని పిల్లల యొక్క వసతి గదులను కూడా పరిశీలించారు. వెలుగు వృద్ధాశ్రమాన్ని పరిశీలిస్తూ వృద్ధులను ఆప్యాయంగా పలకరించి వారి యోగ క్షేమాలు తెలుసుకున్నారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వారిచే వెలుగు కు బహుకరింబడిన 14 సీట్స్ కలిగిఉన్న వ్యాన్ ను తనచేతుల మీదుగా రిబ్బన్ కటింగ్ చేసి సంతోష పడ్డారు. ఒకేషనల్ నందు దివ్యాంగులు తయారు చేసిన అగర్బత్తీలు, మట్టి దీపాలు, దీపం వత్తులు మొదలైన వాటిని చూసి పిల్లలను అభినందించి దివ్యాంగులను ప్రోత్సహించాలనే దృకృథంతో కొన్ని వస్తువులను కొనుగోలు చేసారు. ఈ కార్యక్రమం లో వెలుగు సెక్రటరీ యం. ఉదయ్ మోహన్ రెడ్డి, కన్వీనర్ ఆర్. భాగ్యలక్ష్మి , ప్రిన్సిపాల్ పి. లీనా కుమారి , సోషల్ వర్కర్ యం. గీత , వార్డెన్ స్వీటీ, సిబ్బంది, చిన్నారులు, వృద్దులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ భౌతికకాయాన్ని సందర్శించిన మౌర్య రెడ్డి

విశాలాంధ్ర-సంబేపల్లి : సంబేపల్లి మండలం, నారాయణరెడ్డి గారి పల్లె మాజీ సర్పంచ్ వెంకటసుబ్బయ్య మృతి చెందడంతో ఆయన భౌతికకాయాన్ని శుక్రవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి మేనల్లుడు టిడిపి నాయకులు మౌర్య రెడ్డి సందర్శించారు. వెంకటసుబ్బయ్య పార్టీ కార్యకలాపాలలో చురుకుగా పాల్గొనేవారిని నేడు ఆయన మృతి చెందడం చాలా బాధాకరంగా ఉందన్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మౌర్య రెడ్డి వెంకటసుబ్బయ్య భౌతిక కాయానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జగన్‌కు రాజకీయ భవిష్యత్తు లేదు:ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: తల్లి, చెల్లిపైనే సోషల్ మీడియాలో ప్రచారం నిర్వహించడం చాలా దారుణం అని, అలాంటివి విష సంస్కృతికి నిదర్శణం అని ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి అన్నారు. శుక్రవారం నెహ్రూ రోడ్డులోని తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 5 నెలలు సమయంలో వైసీపీ కేవలం దుష్ప్రచారం చేయడం తప్ప మరొకటి లేదన్నారు. సోషల్ మీడియాలో ప్రభుత్వంపై చంద్రబాబుపై, పవన్‌కళ్యాణ్‌పై ముఖ్యంగా వారి కుటుంబ సభ్యులపై సోషల్ మీడియాలో ప్రచారం చేయడం మంచి పద్ధతి కాదన్నారు. తల్లి, చెల్లిపైను సోషల్ మీడియా దుష్ప్రచారం చేయించడం మరీ దారుణం అన్నారు. రాష్ట్రం అప్పుల పాలు చేసి దోపిడి చేసిన ఘనత వైసీపీదే అన్నారు. గత ప్రభుత్వం నిర్వాకం వల్ల ముగ్గురు ఐపీఎస్ అధికారులు సస్పెండ్ అయిన చరిత్ర ఉందన్నారు. అన్ని శాఖలలో విపరీతంగా దోపిడికి శ్రీకారం చుట్టారన్నారు. గడిచిన 5సంవత్సరాలలో అభివృద్ధి శూన్యం అన్నారు. రాష్ట్రాన్ని దోచుకు తిన్నారని ఆరోపించారు. రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడం ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యంగా పెట్టుకొని పని చేస్తారని అన్నారు. ప్రతిపక్ష హోదా ఇస్తే అసెంబ్లీకి వస్తాననడం జగన్‌కు ప్రతిపక్ష హోదాకు తగ్గ సీట్లను ప్రజలు ఇవ్వలేదన్నారు. జగన్ పరిపాలన నచ్చకే ప్రజలు 11సీట్లకు పరిమితం చేశారన్నారు. జగన్‌కు ప్రజలు ఇక రాజకీయ భవిష్యత్తు లేదనడం ఖాయం అన్నారు. ప్రొద్దుటూరులో రూ.10కోట్లతో గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు, అభివృద్ధి పనులు చేపడుతున్నారని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మెన్లు వీఎస్ ముక్తియార్, ఆసం రఘురామిరెడ్డి, ఘంటసాల వెంకటేశ్వర్లు, కమాల్ బాష తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలం కాపాడండి

విశాలాంధ్ర-కొండాపురం: మండల కేంద్రమైన కొండాపురంలో సర్వే నెంబర్ 203లో బైపాస్ రోడ్డుకు ప్రక్కన ఎంపీపీ పాఠశాల సమీపంలో ఉన్న సుమారు 12సెంట్ల ప్రభుత్వ స్థలం నందు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు 5సెంట్ల స్థలం మంజూరు చేయాలని గతంలో కూడ ఈ ప్రాంతంలో విగ్రహం ఏర్పాటుచేయాలని సీపీఐ, ఎమ్మార్పీఎస్ నాయకులు తీర్మాణం చేయడం జరిగిందని సీపీఐ మండల కార్యదర్శి మనోహర్ బాబు, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు నాగ సుబ్బరాయుడు పేర్కొన్నారు. శుక్రవారం కొండాపురం డిప్యూటి తహసీల్దార్ మీనా కుమారికి వినతిపత్రం అందజేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ స్థలం అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని కొందరు ప్రైవేట్ వ్యక్తులు ప్రభుత్వ స్థలంలో బంకులు ఏర్పాటుచేసి అందులో అద్దెలు వసూలు చేస్తున్నారని వారిని అరికట్టాలని, ప్రభుత్వ స్థలంలో అంబేద్కర్ విగ్రహంతో పాటు ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు స్థలం కేటాయించి నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగన్న, శంకర్, కరుణాకర్, పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదులో అందరూ భాగస్వాములు కావాలి

కార్యకర్తలకు, అభిమానులకు పార్లమెంట్ అధ్యక్షుడు చమర్తి

విశాలాంధ్ర -రాజంపేట: తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలు, ప్రజలే పట్టుకొమ్మలని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రివర్యులు నారా లోకేష్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకుంటే కలిగే ప్రయోజనాలను నాయకులు, కార్యకర్తలు ప్రజలకు వివరించి వారిని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులుగా చేర్పించాలన్నారు. శుక్రవారం స్థానిక పార్లమెంట్ క్యాంప్ కార్యాలయం నందు నియోజకవర్గ ముఖ్య నాయకులతో,సభ్యత్వ నమోదు పై ప్రత్యేక సమావేశం ఆయన నిర్వహించారు. భారతదేశంలో ఏ పార్టీకి లేనంత కార్యకర్తల అండదండ ఉన్న పార్టీ ఒక తెలుగుదేశం పార్టీని అలాంటి పార్టీలో సభ్యత్వం తీసుకుంటే 5 లక్షల ప్రమాద బీమా తో పాటు అనేకమంది నాయకులు,కార్యకర్తల అండదండలు ప్రతి టీడీపీ కుటుంబ సభ్యులకు దక్కుతాయని ఆయన తెలియజేశారు. ఇదే విషయాన్ని ప్రతి ఇంటికి తీసుకువెళ్లి రాజంపేట వ్యాప్తంగా భారీ ఎత్తున సభ్యత్వ నమోదు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జంగం శెట్టి సుబ్బయ్య,భానుగోపాల్ రాజు, మాజీ కల్లుగీత కార్మిక రాష్ట్ర డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్,క్లస్టర్ ఇంచార్జులు పసుపులేటి ప్రవీణ్ కుమార్,కొల్లి రెడ్డయ్య,పట్టణ అధ్యక్షులు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, పట్టణ ప్రధాన కార్యదర్శి అబుబకర్,మైనారిటీ సెల్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఎస్.కె కరీమ్,శవనవారిపల్లె వారి పల్లె సర్పంచ్ కోటయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పురుగు మందుల నమూనాలు సేకరణ

విశాలాంధ్ర - ముద్దనూరు : ముద్దనూరు మండలంలోని పురుగు మందుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసి క్రిమిసం హారక మందుల నమూనాలు సేకరించి పరిశీలనా నిమిత్తం ప్రయోగశాలకు పంపినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి.వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం,ఆయా దుకాణాల్లో విత్తనాలు, ఎరువులు,పురుగు మందులు,నమునాలు సేకరించి ప్రయోగ శాలకు పరిశీలన నిమిత్తం పంపిస్తామని తెలిపారు. పియం కిసాన్ ఈ కేవైసి పెండింగ్ ఉన్న రైతులు తప్పని సరిగా ఈకేవైసి పూర్తి చేయించుకోవాలి.అలాగే బ్యాంక్ ఖాతాకు ఆధార్ నెంబర్ లింకు కానీ రైతులు వెంటనే ఆయా బ్యాంకుల కు వెళ్లి లేదా పోస్టు ఆఫీస్ తపాలా కార్యాలయంకు వెళ్లి లింకు చేయించుకొని పియం కిసాన్ పథకం ద్వారా లబ్ది పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా దుకాణాల యజమానులు పాల్గోన్నారు.

అంత్యక్రియలు నిర్వహించిన మేఐ హెల్ప్ యూ ఫౌండేషన్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోనిని స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో జ్యోతి(50) అనే మహిళా అనారోగ్యంతో మరణించగా అంత్యక్రియలకు బంధువులు రాకపోవడంతో అంత్యక్రియలు చేయడానికి పోలీస్ సిబ్బంది ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ ఫౌండర్ మోరె లక్ష్మన్ రావును సంప్రదించగా ఆయన వెంటనే స్పందించి శుక్రవారం నాడు సాయంత్రం హిందూ స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మెన్ మోరె లక్ష్మన్ రావు, ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్, వైస్ ప్రెసిడెంట్ మునీంద్రా, కృపా అగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు పాపిశెట్టి సుమన్ బాబు, సురేష్, శ్రీరామ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. మా శ్రీ అమ్మ శరణాలయంలోని వృధ్ధులకు సహాయం చేయదలచిన ఎవరైనా దాతలు ఉంటే 82972 53484, 91822 44150 అనే నంబర్లకు సంప్రదించాలని కోరారు.

గేటు వసూలుపై సందిగ్దం అవసరం లేదన్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర-మదనపల్లె: ఎన్నికల హామీలలో భాగంగా మదనపల్లి మున్సిపల్ పరిధిలోని తోపుడు బండ్లు, రైతు ఉత్పత్తుల అమ్మకానిపై 40 రూపాయల గేటు రద్దు చేస్తున్నట్లు ప్రకటించడం జరిగిందని ఎమ్మెల్యే షాజహాన్ బాషా తెలిపారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలు రైతులు తోపుడు బండ్లు, తలపై బుట్టలు పెట్టుకొని అమ్ముకునే వారికి మాత్రమే డేటు వసూలు మినహాయింపు వస్తుందని, కొందరు తోపుడు బండ్లపై స్థిరంగా షాపులు ఏర్పాటు చేసుకొని వ్యాపారం చేస్తున్న వారు టాక్స్ ను చెల్లించక తప్పదని తప్పక మున్సిపల్ గేటు చెల్లించి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆలయ భూములను స్వాధీనం చేసుకుంటాం: ఈవో

విశాలాంధ్ర- రామసముద్రం : రామసముద్రం మండలంలోని అన్యాక్రాంతమైన దేవాదాయ శాఖ ఆలయ భూములను స్వాధీనం చేసుకొని వేలంపాట నిర్వహించి కౌలుకు ఇస్తామని మదనపల్లి టెంపుల్స్ ఈవో రమణారెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని గురిజాల గ్రామంలో జమిందార్లు నిర్మించిన పురాతన చెన్నకేశవ స్వామి ఆలయ మాన్యాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. 30 సంవత్సరాలుగా కుదిల గ్రామానికి చెందిన చెంగారెడ్డి కుటుంబం తమ స్వాధీనంలో ఉంచుతుందని తెలిపారు. రెండు ఎకరాల 11 సెంట్లు మన్యం భూములను త్వరలోనే బహిరంగ వేలం పాట నిర్వహించి కౌలుకు ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ శశి కుమార్ ,డిప్యూటీ తాసిల్దార్ నారాయణరెడ్డి, ఎస్సై వెంకటసుబ్బయ్య, ఏఎస్ఐ హిమాచలపతి, వీఆర్వో రెహమాన్, మాజీ జెడ్పిటిసిలు ముని వెంకటస్వామి, శివశంకర్, రాజేష్ ,కృష్ణమూర్తి,నాగరాజ, భాస్కర్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

డివియంసి సభ్యులకు ఘన సన్మానం

విశాలాంధ్ర- పీలేరు : స్థానిక బాస్ కార్యాలయంలో అన్నమయ్య జిల్లా విజిలెన్స్ & జారీ చేసిన ఉత్తర్వులలో పీలేరుకు చెందిన ఇద్దరికి స్థానం దక్కడంతో భారతీయ అంబేద్కర్ సేన జిల్లా కో – కన్వీనర్ పాలకుంట శ్రీనివాసులు, ప్రకృతి వ్యవసాయ నిపుణులు షేక్ బోడేషావలిలకు చోటు దక్కడంతో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన పీలేరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మల్లెల జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా వీరిద్దరూ ఎంపిక కావడం చాలా సంతోషకర విషయని ప్రభుత్వంలో భాగస్వామ్యం కాబోతున్న వీరి నియామకం భవిష్యత్తులో మరిన్ని ప్రభుత్వ కమిటీలలో పీలేరు వాసుల పనితీరును గుర్తించే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ జిల్లా విజిలెన్స్& మానిటరింగ్ కమిటీ సభ్యులుగా ఎస్సీ సామాజిక చెందిన పాలకుంట శ్రీనివాసులు, మైనారిటీ వర్గానికి చెందిన షేక్ బోడేషా వలి,లకు చోటు దక్కడంతో హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పలు ప్రజాసంఘాల నాయకులు పఠాన్ మౌలా, షేక్ అమీర్, తుమ్మల ధరణ్ కుమార్, ముల్లంగి కృష్ణయ్య, గుండ్లూరు రవీంద్ర, ఎద్దుల మహేష్ యాదవ్, బుక్కె హరినాయక్,ఆరుమడకల నాగరాజ ,సుధా రాణి, భాస్కర్, ఎర్రబల్లి మల్లికార్జున, పల్లి పోగుహరినాథ, షేక్ షాహిన్ షా,బుజ్జు, ముల్లంగి గురవయ్య, రామకృష్ణ పాల్గొన్నారు.

క్యాంపస్ ఇంటర్వ్యూలలో 30మంది విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర-మదనపల్లె: స్థానిక ప్రశాంత్ నగర్ లోని శ్రీ శ్రీనివాస డిగ్రీ కాలేజీలో ఫస్ట్ సోర్స్ కంపెనీ హెచ్.ఆర్. మేనేజర్ సుమిత్ నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలలో 30 మంది విద్యార్థులు అసోసియేట్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ డాక్టర్ ఎన్ కృష్ణా రెడ్డి తెలిపారు. ఎంపికైన విద్యార్థులు సంవత్సరానికి రూ. 3 లక్షల వేతనంతో ఉద్యోగ అవకాశం కల్పించారని, విద్యార్థుల ప్రతిభను గుర్తించి, ఉపాధి అవకాశాలను అందిస్తున్న ఫస్ట్ సోర్స్ కంపెనీకి కళాశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు తమ భవిష్యత్తును మరింత బలోపేతం చేసుకునే వీలు కలుగుతుందని పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులను కరస్పాండెంట్ ఎన్ శ్రీనివాసులు రెడ్డి , ప్రిన్సిపాల్ డాక్టర్ బి.వి రమణాచారి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణా రెడ్డి మరియు ప్లేస్మెంట్ ఆఫీసర్ సి. లక్ష్మణ్ పాల్గొన్నారు.

అదిత్యలో రెండు రోజుల పాటు నైపుణ్య సదస్సు

విశాలాంధ్ర-మదనపల్లె: పట్టణ సమీపంలోని పుంగనూరు రోడ్డులో ఉన్న ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల నందు రెండు రోజుల నైపుణ్య సదస్సు ఆంటినా డిసైన్ యూసింగ్ హెచ్ ఎఫ్ ఎస్ఎస్ అండ్ యాడ్స్ మీద నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే సతీష్ బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్ రామలింగారెడ్డి మాట్లాడుతూ ఆంటినా డిజైన్ యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎన్ బుజ్జి బాబు మాట్లాడుతూ మైక్రోస్ట్రిప్ ఆంటినాస్ ఇన్ 5జి ఆవశ్యకత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్లు డాక్టర్ కె.వి వరప్రసాద్ డాక్టర్ పి గంగాధర రెడ్డి మరియు అధ్యాపక బృందం ఉన్నారు.

అన్ని వసతులతో క్రీడా ప్రాంగణం:ఎమ్మెల్యే మాధవి రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ :కడప నగరంలో అన్ని వసతులతో కూడిన ఒక మంచి క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే ఆర్.మాధవిరెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షులు ఆర్.శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం మున్సిపల్ క్రీడా మైదానాన్ని, ఇండోర్ స్టేడియం, పక్కనే ఉన్న క్రీడా సముదాయాలను పరిశీలించారు. చంద్రబాబునాయుడు ప్రభుత్వం క్రీడా కారులకు అత్యంత ప్రాముఖ్యం ఇస్తున్న దృష్ట్యా నగరంలో కూడా అన్ని అత్యాధునిక వసతులతో కూడిన క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. జిల్లా నుంచి ఎంతో మంది క్రీడాకారులు పతకాలు సాధించి అంతర్జాతీయ స్థాయికి ఎదిగారని పేర్కొన్నారు. క్రీడాకారులను అన్ని రకాల శిక్షణ ఇచ్చి అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దుతా మన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు క్రీడలకు అధిక ప్రాధాన్యతను జు ఇస్తున్నారని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ పట్టు సాధించాలని సూచించారు. క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను చాటాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ మనోజ్ రెడ్డి, కార్పొరేటర్ సూర్యనారాయణ, టీడీపీ నాయకుడు ఆర్. శ్రవణ్జెడ్డి, జియావుద్దీన్, డిఎస్ఏ అధికారులు పాల్గొన్నారు.

మిట్స్ లో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె సమీపం లో గల మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ మిట్స్ కళాశాల నందు ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మిట్స్ కుటుంబంలోని సరికొత్త సభ్యులకు స్వాగతం పలుకుతూ 2024 ఫ్రెషర్స్ డేని ఎంతో ఉత్సాహంగా కళాశాల విద్యార్థులు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అనంతపురం జవహర్లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ (జెఎన్టియుఎ) వైస్ ఛాన్సలర్ (ఉపకులపతి) ప్రొఫెసర్ హెచ్. సుదర్శనరావు పాల్గొన్నారు. ముందుగా ముఖ్య అతిథితో పాటు కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ డా. ఎన్. విజయ భాస్కర్ చౌదరి, ప్రెసిడెంట్, ఆర్ ఆర్ ఎడ్యుకేషనల్ అకాడమీ ఎన్. ద్వారకనాథ్, కళాశాల ప్రిన్సిపాల్ డా. సి.యువరాజ్, మొదటి సంవత్సర విద్యార్థుల కో ఆర్డినేటర్ డాక్టర్ చంద్ర మోహన్ లు జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ డా. ఎన్. విజయ భాస్కర్ చౌదరి మంచి విజన్ ఉందని ఆయన అన్నారు. విద్యార్థులు సాఫ్ట్ స్కిల్స్ పై దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ డా. ఎన్. విజయ భాస్కర్ చౌదరి మాట్లాడుతూ తమ విలువైన సమయాన్ని తమ విద్యార్థులకు కేటాయించి ఎంతో విలువైన సమాచారాన్ని అందించినందుకు కృతజ్ఞతలు తెలియజేసారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ మాట్లాడుతూ కళాశాలలోని విద్యార్థులు ఎంతో మంది పరిశోధనలలోను, నూతన ఆవిష్కరణలలోనూ టెక్నాలజీ డెవలప్మెంట్లో మరియు ఉద్యోగాలలో ఉన్నత స్థాయికి ఎదిగారని ప్రతి విద్యార్థి వారిని స్ఫూర్తిగా తీసుకొని ఆ స్థాయికి ఎదిగాలని ఆయన అన్నారు. విద్యార్థులు ఆట పాటలతో అలరించారు. కార్యక్రమం లో అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

ఏపి ఎన్ఎస్యూఐ ఇంచార్జ్ రాజీవ్ గాంధీ పిలుపు

విశాలాంధ్ర- పీలేరు : మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రచార కార్యక్రమంలో భాగంగా ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల.అమృత్ తేజ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా పీలేరు పట్టణంలో మత్తు పదార్థాల వల్ల జరిగే అనర్థాలను విద్యార్థులకు వివరిస్తూ కార్యక్రమాలు చేపడుతున్న విషయం విధితమే.అందులో భాగంగా నేడు పీలేరు పట్టణంలో స్థానిక ఏవిఆర్ పాఠశాల ఆవరణంలో విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎన్ఎస్యూఐ జాతీయ కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ ఎన్.ఎస్.యూ.ఐ ఇంచార్జ్ రాజీవ్ గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ గారు మాట్లాడుతూ విద్యార్థులు యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అదేవిధంగా పీలేరులో మత్తు పదార్థాల కారణంగా ఇద్దరు విద్యార్థులు మరణించడం చాలా బాధాకరమని వారి మృతి పట్ల ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సమావేశం ముగింపులో ఎన్.ఎస్.యూ.ఐ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు సాయి సంపత్ కుమార్ విద్యార్థుల చేత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేపించారు.

కలెక్టర్ కు అభినందనలు

విశాలాంధ్ర- పీలేరు : గడిచిన వారం రోజుల క్రితం ఎస్ కేఆర్ ఆసుపత్రి లో మృతి చెందిన మహిళ కుటుంబానికి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ సిపిఐ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టీ ఎల్. వెంకటేష్ స్వయానా కలసి ఫిర్యాదు చేసిన తర్వాత స్పందించిన కలెక్టర్ చమకూరి శ్రీధర్కి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలుపుతున్నామని తెలిపారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత నెల 31 న కెవి. పల్లి. మండలం గౌరంట్ల పల్లి పంచాయతీ కురవపల్లి కి చెందిన లక్ష్మి దేవి కి ఆపరేషన్ వికటించి మృతి చెందిన విషయం పై భాధితులకు న్యాయం చేయాలనీ ప్రత్యేకంగా విచారణకు వచ్చిన ఆర్ డిఓ కు తెలియజేయడం జరిగిందని వెంకటేష్ తెలిపారు.

ఔట్ సోర్సింగ్ వర్కర్స్ ను ఆప్కాస్‌లో చేర్చాలి

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన

విశాలాంధ్ర- మదనపల్లె: మదనపల్లి ప్రభుత్వ సర్వజన భోదనా ఆసుపత్రిలో పనిచేస్తున్న 57 మంది ఔట్ సోర్సింగ్ వర్కర్స్ ను తక్షణమే ఆప్కాస్ లో చేర్చి, పెండింగ్లో ఉన్న 8నెలల వేతనాలు తక్షణమే చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు దేవా డిమాండ్ చేశారు.శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వద్ద చెవిలో పూలు పెట్టుకొని ఔట్ సోర్సింగ్ వర్కర్స్ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా దేవా మాట్లాడుతూ 2024 మార్చి నెల 13వ తేదీన మదనపల్లి ప్రభుత్వ సర్వజన భోదనా ఆసుపత్రిలో ఔట్ సోర్సింగ్గా జాయిన్ అయి విధులు నిర్వహిస్తున్న ఔట్ సోర్సింగ్ వర్కర్స్‌ను జాయిన్ అయి 8నెలల కావస్తున్నా నేటికీ వారిని ఆప్కాస్ లో చేర్చకుండా, వేతనాలు చెల్లించకుండా పని చేయించుకోవడం వారి శ్రమను దోచుకోవడమే అన్నారు. ఔట్ సోర్సింగ్ వర్కర్స్ ను ఆప్కాస్‌లో చేర్చి, వారిని వేతనాలు చెల్లించేవరకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆసుపత్రి వద్ద ఆందోళనలు చేపడతా మన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఔట్ సోర్సింగ్ వర్కర్స్ కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఔట్ సోర్సింగ్ వర్కర్స్ సాయి ప్రసాద్, నందిని పూర్ణిమా, కవిత ,శైషావల్లి, నవీన్ కృష్ణరెడ్డి కిరణ్, రాజేష్, ఆంజినేయులు, ఉమా దేవి,రవి, ప్రకాష్ పాల్గొన్నారు.

చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఎస్సీ వర్గీకరణకై ఉరుసు పాటి బ్రహ్మయ్య మాదిగ ఆధ్వర్యంలో ఈనెల 16న చేపట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎంఆర్పిఎస్ (బ్రహ్మయ్య వర్గం) జిల్లా మహిళా అధ్యక్షురాలు చెన్నమ్మ మాదిగ, జిల్లా అధ్యక్షుడు గద్దం నరసింహులు మాదిగలు తెలిపారు. పట్టణంలోని స్థానిక ఎర్రన్న కొట్టాలలో ఎమ్మార్పీఎస్(బ్రహ్మయ్య మాదిగ వర్గం) ఆధ్వర్యంలో 30సంవత్సరాల ఎమ్మార్పీఎస్ ఉద్యమ పోరాటానికి సంబంధించిన కరపత్రాలను విడుదల ఈ సందర్భంగా ఉరుసుపాటి బ్రహ్మయ్య మాదిగ ఆధ్వర్యంలో ఈనెల 16న నిర్వహించే సభను విజయవంతం చేయాలన్నారు.

వెలుగు కార్యాలయంలో ఉల్లాస్ కార్యక్రమం

విశాలాంధ్ర – మైదుకూరు : మైదుకూరు మండలం నందు శుక్రవారం వెలుగు కార్యాలయం లో ఉల్లాస్ కార్యక్రమానికి ఎంపిడిఓ శ్రీధర్ నాయుడు అధ్యక్షతన సమావేశం జరిగినది. ఈ కార్యక్ర మానికి డిడి అడల్ట్ ఎడ్యుకేషన్ సుబ్బారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 సంవత్సరాలు పైబడిన ఎస్ హెచ్ జి సభ్యులకు విద్యను అందించే కార్యక్ర మము ఉల్లాస్ అన్నారు. 10 మంది ఒక బ్యాచ్ గా నిర్ణయించి వారికి ఆర్థిక అక్షరాస్యత,న్యాయ అక్షరాస్యత, సంఖ్యలు, డిజిటల్ అక్షరా స్యత ను 6నెలలు లేదా 200 గంటలలో బోధిస్తామని,దీని కొరకు అంగన్ వాడి కేంద్రాలు ఉపయోగించాలని తెలిపారు.

శభాష్ కానిస్టేబుల్

విశాలాంధ్ర– రాయచోటి: రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్ నందు కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న జగన్ ఓ కేసు నిమిత్తం చెన్నైకి వెళ్లి కేసు డ్యూటీ ముగించుకొని రాయచోటిలోని తన ఇంటికి వెళుతూ ఉండగా అర్ధరాత్రి సమయంలో మునిసిపల్ గ్రౌండ్ ముందు ఒక అమ్మాయి ఒంటరిగా ఉండడం గమనించారు. వెంటనే కానిస్టేబుల్ జగన్ ఆ అమ్మాయి వద్దకు వెళ్లి నీవు ఎవరు? ఎందుకు ఈ సమయంలో ఇక్కడ ఉన్నావు? అని ప్రశ్నించగా తనది కృష్ణాపురం కాలనీ అని తన పేరు లక్ష్మి అని, తన తల్లిదండ్రులు మందలించడంతో అలిగి బయటికి వచ్చానని తెలిపినది. వెంటనే కానిస్టేబుల్ జగన్ అలా చేయడం తప్పని నచ్చజెప్పి ఒక ఆటో సహాయంతో కృష్ణాపురం లోని వారి తల్లిదండ్రులకు అప్పగించి, వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. జరిగిన విషయాన్ని సిఐ చంద్రశేఖర్, ఎస్ఐ మొహమ్మద్ జహీర్‌లకు తెలుపగా వారు కానిస్టేబుల్ జగన్‌ను అభినందించారు.

నాణ్యమైన విద్యుత్తును అందించండి

విశాలాంధ్ర– పోరుమామిళ్ల రూరల్ : జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎస్.రమ ణ బి.కోడూరు మండలంలోని 33/11 సబ్ స్టేషన్ ను, తదితర ప్రాంతాల లోని ట్రాన్స్ఫార్మర్లను, లైన్లను పరిశీలించి అధికారులకు తగు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. అనంతరం పోరుమామిళ్ల విద్యుత్ కార్యాలయంలో పోరుమామిళ్ల, కాశినాయన, కలసపాడు, బి.కొడురు మండలాల అధికారులతో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యుత్ శాఖ అధికారి రమణ మాట్లాడు తూ పగటిపూట వీధిలైట్లు వెలగకుండా చూడాలన్నారు. వినియోగదారులతో వాట్సప్ గ్రూపులు ఏర్పాటు చేసి వారి సమస్యలను పరిష్కరించి సంస్థపై సంతృప్తికర స్థాయిని పెంచే విధంగా ప్రతి ఉద్యోగి పనిచేయాలని ఆదేశించారు. లైన్లలో సమస్యలను గుర్తించి ముందస్తు మరమ్మత్తులు చేసి అంతరాయాలను అరికట్టాలన్నారు. నిరంతరం నాణ్యమైన విద్యుత్ అందించాలన్నారు. లో వోల్టేజి సమస్యలు తలెత్తకుండా అవసరమైనన్ని కొత్త ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. లూజు లైన్లను, తక్కువ ఎత్తులో ఉన్న లైన్లను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. రైతుల విద్యుత్ సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వినియోగదారుల సమస్యలు సావధానంగా విని పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో మైదుకూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు భరణి కృష్ణ, పోరుమామిళ్ల డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవి చంద్ర, ఎఇ లు, జేఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

సీనియర్ కమ్యూనిస్టు నాయకులు కె. లింగమూర్తి మృతికి సీపీఐ సంతాపం

విశాలాంధ్ర– కడప రూరల్ : కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు కె.లింగమూర్తి మృతికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి. ఓబులేసు, జి. ఈశ్వర య్య, జిల్లా కార్యదర్శి గాలి చంద్ర ఒక ప్రకటనలో సంతా పాన్ని తెలిపారు. పులివెందుల తాలూకా, లింగాల గ్రామానికి చెందిన కే లింగమూర్తి విద్యార్థి దశలో కమ్యూనిస్టు భావజాలానికి ఆకర్షితుడై యువజన సంఘం జిల్లా నాయకుడిగా, సిపిఐ కడప పట్టణ కార్యదర్శిగా, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా సిపిఐ తొలి తరం నాయకులైన గజ్జల మల్లారెడ్డి, కొన్న తోట వెంకటరెడ్డి, కె.వి నాగిరెడ్డి, ఎద్దుల ఈశ్వర్ రెడ్డి, శివరామిరెడ్డి, వెంకట్రామిరెడ్డిలతో కలిసి అనేక ఉద్యమాలలో కీలక పాత్ర పోషించారన్నారు. సోవియట్ రష్యా పర్యటన, ఇప్సో, ఇస్కఫ్ రంగాలను ఏర్పాటు చేయడంలో ప్రముఖ పాత్ర పోషించారు. నీటిపారుదల ప్రాజెక్టుల కోసం సమరశీల పోరాటాలు నిర్వహించారన్నారు. లింగమూర్తి మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని అన్నారు.

10న వెరికోస్ వెయిన్స్‌పై మెగా వైద్య శిబిరం..

విశాలాంధ్ర–కడప కార్పొరేషన్ : కాళ్లలో సిరల వాపు వ్యాధిపై ఏపీయూడబ్ల్యుజే ఆధ్వర్యంలో 10వ తేదీ ఆదివారం కడప ప్రెస్ క్లబ్‌లో నిర్వహిస్తున్న మెగా ఉచిత వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోవాలని కడప డిఎస్పీ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. కడప డిఎస్పీ కార్యాలయంలో వైద్య శిబిరా నికి సంబంధించి పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు డా. వినయ్‌న్యాపతి, డా.విజయ్ కుమార్, డా.హరీష్ రాజ్ కుమార్‌లు ఈ వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు ఉచితంగా వైద్య సేవలు మందులను అందజేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యుజే రాష్ట్ర కార్యదర్శి రామసుబ్బా రెడ్డి మాట్లాడుతూ ఆధునిక జీవనశైలిలో అనూహ్య మార్పుల కారణంగా మానవ జీవిత గమనంలో ప్రధానమైన కాళ్ళకు ఈ వ్యాధి ఓ అడ్డంకిగా, అసౌకర్యంగా మారుతుంది. ఈ వ్యాధిని ఆదిలో గుర్తించకుండా నిర్లక్ష్యం చేస్తే కాళ్ళలో పుండ్లు ఏర్పడి నరాలు చిట్లిపోయి ఒకానొక దశలో నడవలేని పరిస్థితి మరీ ముదిరితే ప్రాణాపాయ దుస్థితి ఏర్పడవచ్చు అని పేర్కొన్నారు. ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని వెరికోస్ వేయిన్స్ వ్యాధి పట్ల వైద్యులు అందించే సూచనలు సలహాలు వినడం తో పాటు వైద్య చికిత్సలు ఉచితం గా అందుకోవాలని కోరారు. కా ర్యక్రమంలో ఏపీడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి రామసుబ్బా రెడ్డి, రాష్ట్రకార్య వర్గ సభ్యులు శ్రీనివాస్ (సాక్షి టీవీ) జిల్లా అధ్యక్షులు బాలకృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, ఆంధ్రజ్యోతి బ్యూరో ఆంజనేయులు, ఏపీయూడబ్ల్యుజే ఎల క్రానిక్ మీడియా జిల్లా గౌరవాధ్యక్షులు భూమిరెడ్డి శ్రీనాథ్ రెడ్డి, కెమెరా మెన్ అధ్యక్షుడు శ్రీనివాసు లు, రాష్ట్ర కార్యవర్గ మాజీ సభ్యులు రామాంజనేయరెడ్డి, సీనియర్ జర్నలిస్టులు శివరాం, దేవేంద్రాచారి, ఏపీయూడబ్ల్యుజే ఆర్గనైజింగ్ కార్యదర్శులు నాగరాజు, సుబ్బరామయ్య, ఎలక్ట్రానిక్ మీడియా ఆర్గనైజింగ్ కార్యదర్శి సురేంద్ర, సర్దార్, ఇతర ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత: ఎమ్మెల్యే

విశాలాంధ్ర–మదనపల్లి : పట్టణంలోని వార్డులలో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యతని స్తున్నామని ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు. శుక్రవారం 14వ వార్డు పరిధిలోని హెచ్.పి గ్యాస్ వద్ద రూ.11.90 లక్షల వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరుకాగా స్థానిక టిడిపి నాయకులు నాగూర్ వలి (షో ఆఫ్ శీనా) పూలమాలతో అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైకాపా పాలనలో మదనపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి పూర్తిగా కుంటు పడిందన్నారు. పట్టణంలో ఎక్కడ చూసినా గుంతలు దర్శనమిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం నిర్వాకం వల్ల మున్సిపాలిటీలో నిధులు ఖాళీ అయ్యాయని విమర్శించారు. నిధులు లేనప్పుడు చైర్ పర్సన్ గానీ, తాము గానీ అభివృద్ధి చేయలేమన్నారు. మదనపల్లి మున్సిపాలిటీ పరిస్థితిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి జనరల్ ఫండ్స్ మరియు తగినన్ని నిధులు మంజూరు చేయాలని కోరుతామన్నారు. త్వరలోనే గుంతల రహిత మదనపల్లెని చూస్తామని, అధికారులతో సమన్వయంతో పనిచేసి మున్సిపాలిటీని అన్నివిధాల అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ కే.ప్రమీల, చైర్ పర్సన్ వి.మానూజా రెడ్డి, మాజీ కౌన్సిలర్ సాకే లక్ష్మీదేవి, టిడిపి నాయకులు నాగూర్ వలి, షంషీర్, గిరీష్ కుమార్, బీదం గురునాథ్ యాదవ్, దుబ్బిగాళ్ల భాస్కర్, టెంపర్ రాజేష్, బాబా, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన పుత్తా

విశాలాంధ్ర-యర్రగుంట్ల : జిల్లా కలెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన చెరుకూరి శ్రీధర్‌ను తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ పుత్తా నరసింహారెడ్డి శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌ను పుత్తా దుశ్శాలువలతో సత్కరించడంతో పాటు బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డును అమలు చేయాలి

విశాలాంధ్ర –రాజంపేట: భవన నిర్మాణ కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వెంటనే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని జిల్లా అధ్యక్షులు గాలి చంద్ర అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని ఆర్ అండ్ బి బంగ్లా వద్ద భవన నిర్మాణ కార్మికులతో కలిసి కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 11వ తేది అన్నమయ్య జిల్లా రాయచోటి లో కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నా కు కార్మికులు భారీగా తరలి రావాలని మనకోసం చేసే పోరాటంలో అందరు పాల్గొని విజయ వంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షులు సికిందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ హుస్సేన్, నరసింహా, షబ్బీర్ భాష, నన్నే సాహెబ్, రమణ, చంద్ర శేఖర్ రెడ్డి, రామ చంద్ర. పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను

విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో కడప, అన్నమయ్య జిల్లాల్లో దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.

పనిచేయవలసిన మండలాలు :

కడపజిల్లా: కడప సిటీ, కమలాపురం, సి.కె. దిన్నె, వి.ఎన్.పల్లి, చక్రాయపేట, పెద్దముడియం, రాజుపాలెం, చాపాడు, పెండ్లిమర్రి, బి.కోడూరు, పులివెందుల రూరల్, లింగాల, జమ్మల మడుగు రూరల్, దువ్వూరు, సింహాద్రిపురం.

అన్నమయ్యజిల్లా: రాయచోటి రూరల్, పెనగలూరు, పుల్లంపేట, ఓబులవారిపల్లె, చిట్వేలు, రైల్వేకోడూరు రూరల్, చిన్నమండ్యం, కలకడ, కె.వి.పల్లి, కలికిరి, పిటియం, వాల్మీకిపురం, తంబళ్లపల్లి, కురబలకోట, మొలకలచెరువు, మదనపల్లి రూరల్, నిమ్మనపల్లి.

గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి

సంప్రదించవలసిన నెంబరు: 9985589444